# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 136 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 22 - మే - 2025


దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు..

## రేవంత్ రెడ్డి ఆలోచనలు..




కిషన్ రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు




రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే..

# తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

- రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోదీకి అండగా ఉన్నారు.
- గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు .
- భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని,
- తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు.
- "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు.




హైదరాబాద్ : భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్? గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు . రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు.

### గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు..

రాజీవ్?గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్? అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో

## కేసీఆర్ కు నోటీసులు



- ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే నోటీసులని కేటీఆర్ విమర్శ
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం
- బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారు.


హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ

# కార్యకర్తల బాధ్యత నాదే.. ఇకపై నేరుగా కలుస్తా..

- తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని మంత్రి నారా లోకేష్ అన్నారు.
- ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి నిర్ణయం తీసుకున్నారు.
- వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.




# భారత్-పాకిస్తాన్ సీజ్‌ఫైర్




- 'ఉగ్రవాదులను చంపడం కంటే పాకిస్తాన్‌లో ఉన్న దాని భావజాలాన్ని నిర్మూలించడం చాలా ముఖ్యం.
- ఉద్రిక్తతల సమయంలో, ఆ తర్వాతా ఇరు దేశాలు మధ్య అనేక వాదనలు, ఆరోపణలు,
- భారత్ జరిపిన దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు'

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆ తర్వాత కాల్పుల విరమణ జరిగి పది రోజులైంది. ఏప్రిల్ 22న పహల్గాం లో పర్యటకులపై జరిగిన దాడిలో 26 మంది చనిపోయారు. ఈ దాడి జరిగి 15 రోజులైన తర్వాత, సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి ఉన్న తొమ్మిది ప్రాంతాలపై భారత్ ) సైనిక దాడులు చేపట్టింది. ఈ ప్రాంతాలను 'ఉగ్రవాద స్థావరాలు'గా భారత్ చెబుతోంది. ఈ పరిణామం తర్వాత సరిహద్దుల్లో పాకిస్తాన్ షెల్లింగ్, డ్రోన్ దాడులు చేపట్టింది. ఈ ఉద్రిక్తతల సమయంలో, ఆ తర్వాతా ఇరు దేశాలు మధ్య అనేక వాదనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి. ఈ వాదనల్లో కొన్ని మాత్రమే ధ్రువీకరణ కాగా, మిగిలిన చాలా వాటికి ఇప్పటివరకు ఎలాంటి ఆధారం లేదు. ఈ మొత్తం ఘటన తర్వాత

- హైదరాబాద్‌లో భారీ వర్షం పడుతోంది.
- వాన దంచికొడుతుండటంతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి.
- దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.



2 లో


## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం..

హైదరాబాద్: భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడుతోంది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుండటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. నగరంలోని మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్,

ఏపీకి కుంకీ ఏనుగులు అప్పగించిన

## కర్ణాటక ప్రభుత్వం




- ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామాల్లోకి ఏనుగులు దూసుకు వచ్చి..
- పంటలను నాశనం చేస్తున్నాయి. అలాగే జనాలపై దాడి చేస్తున్నాయి.
- దీంతో గ్రామాల్లోని ప్రజలు ఊరు వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి పోతున్నారు.
- అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో

బెంగళూరు, మే 21: ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ఏరియాల్లో ఏనుగుల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, సాలూరు ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో లేక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు.

## ఛత్తీస్‌గఢ్ లో

# భారీ ఎన్‌కౌంటర్


- మన భద్రతా దళాలు 27 మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి,
- 28 మంది మావోయిస్టులు మరణించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.
- ఎంటెక్? చదువుతూ ఉద్యమానికి ఆకర్షితుడై దళంలోకి
- మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు
- నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు




ఛత్తీస్?గఢ్?లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపుర్ జిల్లాలోని అబూజ్ మడ్‌లో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలువురు మావోయిస్టులకు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాఢ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్,

## 27 మంది మావోయిస్టుల మృతి




మావోయిస్టు అగ్రనేత బసవరాజు హతమైనట్లు అమిత్ షా వెల్లడి

భద్రతా బలగాల విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు

మావోయిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నామన్న కేంద్ర ప్రభుత్వం

2026 మార్చి 31 నాటికి నక్సలిజం అంతం చేస్తామన్న అమిత్ షా

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన భీకర ఎదురుకాల్పుల ఘటనలో 27 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. భద్రతా బలగాల సాహసోపేతంగా వ్యవహరించాయంటూ కొనియాడారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు (70) కూడా మరణించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇది నక్సలిజం నిర్మూలనలో ఒక మైలురాయి వంటి విజయమని ఆయన అభివర్ణించారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని అమిత్ షా తన పోస్టులో పేర్కొన్నారు.

## ఏపీకి కుంకీ ఏనుగులు

# అప్పగించిన కర్ణాటక ప్రభుత్వం

కానీ ఈ తరహా సమస్యను కర్ణాటక ప్రభుత్వం చాలా పకడ్బందీ ప్రణాళికతో నిరోధిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రభుత్వం చాలా ఏనుగులకు శిక్షణ ఇచ్చిందన్నారు. అంతేకాకుండా అవి ఎలా వ్యవహరించాలో కూడా శిక్షణ ఇచ్చారని చెప్పారు. ఇక ఏనుగులు జనావాసా ప్రాంతంలోకి రాకుండా.. వాటికి ప్రత్యేక మార్గం ద్వారా వెళ్లేలా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ఆ ప్రాంతంలోని రైతుల భద్రతతో పాటు సురక్షిత చర్యలు తీసుకున్నట్లు అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగులు ఊళ్లలోకి దూసుకు వచ్చి.. పంట పొలాలను నాశనం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల కారణంగా పలువురు మృత్యువాత పడుతున్నారు. ఏ సమయంలో ఎటువైపు నుంచి ఏనుగులు దాడి చేస్తాయో తెలియన ఓ విధమైన భయాందోళన పరిస్థితి ఆ ప్రాంత ప్రజల్లో నెలకొంది. అంతేకాకుండా.. ఈ ఏనుగుల దాడి కారణంగా.. పలు గ్రామాల ప్రజలు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. అలాంటి వేళ ఈ వ్యవహారంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఇలా ఏనుగులు దాడి చేయకుండా ఉండేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దింపాలని ఆయన నిర్ణయించారు. ఆ క్రమంలో కర్ణాటక ప్రభుత్వంతో గతేడాది సెప్టెంబర్‌లో ఆరు కుంకీ ఏనుగులు ఏపీ ప్రభుత్వానికి అప్పగించాలని ఓ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందంలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. బుధవారం రాజధాని బెంగళూరులోని విధాన సౌదాలో సీఎం సిద్దరామయ్యతోపాటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆరు కుంకీ ఏనుగులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వారు అప్పగించారు. ఈ సందర్భంగా కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. కుంకీ ఏనుగులు ఏపీకి తీసుకు వస్తున్నారు.ఛ

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం..

# లోతట్టు ప్రాంతాలు జలమయం

పంజాగుట్ట, లక్డీకపూల్, ఫిలింనగర్, బోరబండ, యూసఫ్‌గూడా, తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడుతోంది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్‌హోళ్లు పొంగిపోర్లుతుండటంతో జీహెచ్‌ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

### పలు జిల్లాల్లో భారీ వర్షం

తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొడుతోంది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం మేఘావృతమైంది. భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, కోదాడ, నల్లబండగూడెం, హుజూర్‌నగర్, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సమీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39 మేకలు మృతిచెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈరోజు, రేపు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు..

# రేవంత్ రెడ్డి ఆలోచనలు..

తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలో అసాధారణ విజయం సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 2015లో తలసరి జీఎస్‌వీఏ (పర్ క్యాపిటా గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్)లో 9వ స్థానంలో ఉన్న తెలంగాణ, 2024 నాటికి దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఐసీఆర్‌ఏ 'స్టేట్ ఎకనామిక్ ట్రెండ్స్ మే 2025' నివేదిక వెల్లడించిందని తెలిపారు. తలసరి ఆదాయం ?1.25 లక్షల నుంచి ?3.5 లక్షలకు రెట్టింపు కాగా, 6.8% సీఏజీఆర్‌తో ఈ పురోగతి సాధ్యమైందని అన్నారు. ఈ విజయం వెనుక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ విధానాలు, బలమైన పారిశ్రామిక వృద్ధి ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది సమర్థవంతమైన పాలన, ధీటైన ఆర్థిక వ్యూహాలతో తెలంగాణను దేశంలో అభివృద్ధి చిహ్నంగా నిలిపిన సాక్ష్యమని అన్నారు.. అయినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని "దివాలా" రాష్ట్రంగా చిత్రీకరిస్తూ వస్తున్నారని మండిపడ్డారు. వాస్తవంగా దివాలా అయింది ఆర్థిక వ్యవస్థ కాదు, ఆయన ఆలోచనలే అని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ నిరూపిత విజయాలను విస్మరించి, బీఆర్‌ఎస్ వేసిన బలమైన పునాదిని కొనసాగించకపోవడం అంటే ప్రజలను తప్పుదారి పట్టించడమే కాదు, తెలంగాణ ప్రగతిని అవమానించడమే అని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ పాలన సాధించిన ఈ ఆర్థిక విజయం దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్,

# 27 మంది మావోయిస్టుల మృతి

కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన పోస్టును ప్రధాని నరేంద్ర మోదీ రీపోస్ట్ చేస్తూ భద్రతా బలగాలను ప్రశంసించారు. "మీ అద్భుత విజయాన్ని చూసి గర్వపడుతున్నాను. మావోయిజం ముప్పును పూర్తిగా తొలగించి, ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రధాని తన సందేశంలో తెలిపారు. మాధ్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న పక్కా సమాచారంతో భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ కూంబింగ్‌లో బీజాపూర్, నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన డీఆర్జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కర్రె గుట్ట పర్వత ప్రాంతాల్లో 24 రోజుల పాటు సాగిన సుదీర్ఘ ఆపరేషన్‌లో 16 మంది మహిళా మావోయిస్టులతో సహా మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. తాజా ఘటనతో మావోయిస్టుల ఏరివేత చర్యలు మరింత ముమ్మరమయ్యాయని స్పష్టమవుతోంది.

# ఛత్తీస్‌గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

పోలీసులు తెలిపారు. నంబాళ్ల మృతి చెందినట్లు ఎక్స్ వేదికగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. మాజీ సైనికుల వద్ద శిక్షణ: నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా కేశవరావు పని చేశారు. వరంగల్ ఆర్‌ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల కేశవరావు ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి కేశవరావు కీలకంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. 2018 నవంబర్‌లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల కేశవరావు సూత్రధారిగా ఉన్నారు. సమాచారంతో సెర్చ్ ఆపరేషన్: మాధ్ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం రావడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ డీఆర్?జీ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు కంటబడటంతో కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్ కౌంటర్?లో 28 మంది మవోయిస్టులు మరణించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ఎదురు కాల్పుల్లో అసిస్టెంట్ కానిస్టేబుల్ ఒకరు మృతి చెందినట్లు చత్తీస్?గఢ్ హోంమంత్రి విజయ్ వర్మ తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవానుకు ఎటువంటి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నట్టు సమచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే..

# తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

సచివాలయం దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారంటూ.. గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరు" అన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గారు మోడీ. రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో.. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ%ా% రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# కార్యకర్తల బాధ్యత నాదే.. ఇకపై నేరుగా కలుస్తా..

మొదటి పేజి తరువాయి

అమరావతి , మే 21: కార్యకర్తల బాధ్యత తనది అని, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా అని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారితో భేటీ అయ్యారు మంత్రి. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారన్నారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారని మండిపడ్డారు. హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని.. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని మంత్రి అన్నారు. కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని ఈ సందర్భంగా మంత్రి భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. కాగా.. వెన్నా



బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డిలను మంత్రి కలుసుకున్నారు. ఈ సందర్భంగా హత్య పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. హత్య కేసు నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

# భారత్–పాకిస్తాన్ సీజ్‌ఫైర్

మొదటి పేజి తరువాయి

అనేక సైనిక, దౌత్య, రాజకీయ ప్రశ్నలకు ఇంకా నేరుగా సమాధానం దొరకలేదు.

పహల్గాంలో దాడి చేసిందెవరు?

పహల్గాం దాడితో ప్రమేయమున్న ముగ్గుర్ని జమ్మూకశ్మీర్ పోలీసులు గుర్తించారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, వారిలో ఒకరు కశ్మీరీ అయితే, మరో ఇద్దరు పాకిస్తానీలు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం..వారి పేర్లు ఆదిల్ హుస్సేన్ టోకర్. ఈయన కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ నివాసి. ఇక హాసిమ్ ముసా అలియాస్ సులేమాన్, అలీ భాయి అలియాస్ తల్హా భాయి మిగిలిన ఇద్దరు. వారి గురించి సమాచారం తెలిపిన వారికి రూ.20 లక్షల రివార్డు ఇస్తామని కూడా ప్రకటించారు. దాడి తర్వాత జాతినుద్దేశించిన ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ' మన సోదరీమణుల సిందూరాన్ని ఉగ్రవాదులు తుడిచివేశారు. అందుకే భారత్ ఈ ఉగ్రవాదుల ప్రధాన కార్యాలయాలను ధ్వంసం చేసింది. భారత్ జరిపిన దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు' అని తెలిపారు. కానీ, పహల్గాంలో దాడి జరిపిన వారికి ఏమైందనేది ఇప్పటికీ ప్రశ్నార్థకమే.

ఉగ్రవాదులకు స్థానిక మద్దతుతో నెట్‌వర్క్ ఉంది

రాజ్ పురోహిత్ ఏం చెప్పారంటే, 'ఈ ఉగ్రవాదులను అంతం చేయడం కాస్త కష్టంతో కూడుకున్న వ్యవహారమే. ఎందుకంటే, వారి చుట్టూ స్థానిక మద్దతుతో నెట్‌వర్క్ ఉంది. ఇక రెండోది, పాకిస్తాన్ నుంచి వారికి సాయం అందుతుంది. ఈ రెండు అంశాలను పరిగణనలోకి తీసుకుని ఉగ్రవాదాన్ని రూపుమాపాల్సిన అవసరం భారత్‌కు ఉంది. ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు, కేవలం ఉగ్రవాదులను చంపితే సరిపోదు. దాన్ని నడిపే వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలి' అని అన్నారు. 'ఉగ్రవాదులను చంపడం కంటే పాకిస్తాన్‌లో ఉన్న దాని భావజాలాన్ని నిర్మూలించడం చాలా ముఖ్యం. కొంతమంది ఉగ్రవాదులను చంపడం వల్ల ఉగ్రవాద మూలంపై దాడి చేసినట్లు కాదు' అని ఆయన అభిప్రాయపడ్డారు. సీమాంతర దాడిలో పౌరులు, భద్రతా సిబ్బంది తమ ప్రాణాలను కోల్పోయారు.

సురక్షిత ప్రాంతాలకు తరలింపుపై ఆదేశాలు ఎందుకు ఇవ్వడం లేదు?

సరిహద్దుల్లో కాల్పులు జరిగే అవకాశం ఉన్నప్పుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రజలను సరిహద్దు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలింపుపై ఆదేశాలు ఇవ్వకూడదా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఈ ప్రశ్నపై స్పందించిన ఆర్మీ ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) దీప్తేందు చౌధురి, "ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు స్థిరమైన ప్రమాణాలు ఉంటాయి. ప్రతి రాష్ట్రానికి సొంతంగా ఒక ప్రోటోకాల్ ఉంటుంది. కశ్మీర్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో తక్కువ జనాభా ఉంటుంది. జమ్మూ, పంజాబ్‌లలో ఎక్కువ మంది ప్రజలు నివసిస్తూ ఉంటారు' అని తెలిపారు."సరిహద్దుకు సమీపంలో నివసించే ప్రజలు అంతకుముందు కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా వారు షెల్లింగ్‌ను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ప్రజలు సిద్ధమై ఉన్నారు. బంకర్లను నిర్మించుకున్నారు. అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసుకున్నారు. సైరన్ శబ్దాలు విన్నప్పుడు లేదా బ్లాక్ అవుట్ అయినప్పుడు, ఏం చేయాలో వారికి తెలుసు' అని ఎయిర్ మార్షల్ చౌధురి చెప్పారు.

ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం సాధ్యపడదు

"యుద్ధ అవకాశాలు పెరుగుతున్నప్పుడు లేదా సైన్యం మోహరింపు పెరగడం మొదలైనప్పుడే అక్కడి నుంచి ప్రజలను వేరే ప్రాంతాలకు తరలించడం చేపడతారు. అప్పుడే సరిహద్దు ప్రాంతాలను ఖాళీ చేయిస్తారు. దీనికోసం తగినంత సమయాన్ని ఇస్తారు. షెల్లింగ్ అనేది అకస్మాత్తుగా ప్రారంభమైనప్పుడు, ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం సాధ్యపడదు' అని ఆయన వివరించారు. ఫైటర్ జెట్ కూల్చేసినట్లు ప్రకటన

జమ్మూకశ్మీర్‌లోని పాంపోర్ ప్రాంతంలో భారీ లోహపు ముక్క పడింది. ఇది ఏదైనా భారత ఎయిర్‌క్రాఫ్ట్‌కు చెందిందా? లేదా? అన్నది ప్రభుత్వం ధ్రువీకరించలేదు, ఖండించలేదు.

మరోవైపు, భారత రఫేల్ విమానాలను కూల్చేశామని పాకిస్తాన్ చెప్పింది. విలేఖరుల సమావేశంలో దీని గురించి ఎయిర్ మార్షల్ ఏకే భారతిని ప్రశ్నించినప్పుడు, 'మనం పోరాటంలో ఉన్నాం, అందులో నష్టాలు కూడా ఉంటాయి. మీరు మమ్మల్ని అడగాల్సింది, మన లక్ష్యాలను సాధించామా? ఉగ్రవాద శిబిరాలను నాశనం చేయాలనే మన లక్ష్యాలను అందుకున్నామా? అని. దానికి సమాధానం అవును' అని అన్నారు.

"ప్రస్తుతానికి మరింత సమాచారం ఇవ్వలేం. ఇది ప్రత్యర్థులకు ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. మేం ఎంచుకున్న లక్ష్యాలను సాధించామని, పైలట్లందరూ ఇంటికి తిరిగి వచ్చారని మాత్రం చెప్పగలను' అని ఎయిర్ మార్షల్ భారతి చెప్పారు.

పాకిస్తాన్ యుద్ధ విమానాలను భారత్ కూల్చేసిందా?

పాకిస్తాన్ యుద్ధ విమానాలను భారత్ కూల్చేసిందా? అని అడిగినప్పుడు, ఎయిర్ మార్షల్ ఏకే భారతి ఏం చెప్పారంటే, "మన సరిహద్దుల్లోకి ప్రవేశించకుండా వారి విమానాలను అడ్డుకున్నాం. వాటి శకలాలు మన దగ్గర లేవు" అని తెలిపారు. ఎయిర్ మార్షల్ చౌధురి ప్రకారం, 'ఆపరేషన్ కొనసాగుతున్నప్పుడు నష్టాలను బహిరంగంగా వెల్లడించాలా లేదా అన్న దానిపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతాయి' అని చెప్పారు.

భారత వ్యూహాత్మక లక్ష్యం

"బాలాకోట్‌ను ఉదాహరణగా తీసుకుంటే, ఆ సమయంలో మా మిషన్ సాధించిన విజయాలను బయటికి చెప్పేందుకు మేం సిద్ధంగా లేము. ఆ సమయంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమాచారం ఇచ్చేది. ఆ తర్వాత రక్షణ మంత్రిత్వ శాఖ బయటికి వచ్చేది. రక్షణ శాఖ ముందుకు వచ్చే సరికి కథంతా మారిపోయేది. రెండు రోజుల తర్వాత అభినందన్ పట్టుబడ్డారు. ఆ తర్వాత, ప్రపంచ దృష్టంతా దానిపైకి మరలింది. ఉగ్రవాదాన్ని లక్ష్యంగా చేసుకోవాలనే భారత వ్యూహాత్మక లక్ష్యం మర్చిపోయారు' అని చౌధురి అన్నారు. "సైన్యానికి నష్టం వాటిల్లుతుంది. ఇది వారి ఉద్యోగంలో భాగం. సంఖ్య అంత ముఖ్యం కాదు. ఎవరెన్ని జెట్లను కూల్చేశారన్నది పెద్ద విషయం కాదు. మన వ్యూహాత్మక లక్ష్యంలో గెలిచామా లేదా అన్నదే ప్రధాన విషయం" అని ఎయిర్ మార్షల్ చౌధురి చెప్పారు.

'కాల్పుల విరమణ ఎలా జరిగిందో చెప్పండి'

ట్రంప్ ప్రకటన, కాల్పుల విరమణ నిర్ణయం తర్వాత.. అసలు ఈ నిర్ణయం ఎలా తీసుకున్నారో పూర్తి వివరాలను తెలియజేయాలని ప్రతిపక్షం ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి చేస్తోంది. కాల్పుల విరమణలో అమెరికా పాత్రను స్పష్టంగా తెలియజేయాలని ప్రతిపక్షం కోరుతోంది. ఇలాంటి సైనిక కార్యకలాపాల సమయంలో ప్రతిపక్షాన్ని ప్రభుత్వం సంప్రదించాలా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

"ఇది ఎలాంటి ప్రోటోకాల్‌లో భాగం కాదు. ఇలాంటి వ్యూహాత్మక, సైనిక కార్యకలాపాల్లో, ఎన్నో విషయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆపరేషన్‌లో నేరుగా ప్రమేయం లేని వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకోవడం కుదరదు. ఆపరేషన్ వివరాలను కూడా ఎవరితో పంచుకోరు. అది భద్రతకు పెను ప్రమాదం' అని దిలీప్ సింగ్ తెలిపారు.

# కిషన్ రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

దేశ భద్రత, సార్వభౌమాధికార అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న మృదుస్థానాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఎద్దేవా చేశారు. సచివాలయ ప్రాంగణంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, పాకిస్థాన్ వంటి దుష్టశక్తుల విషయంలో కేంద్రం చూపుతున్న విధానం నిరాశపరిచిందన్నారు. అమెరికా వంటి దేశాల ఒత్తిళ్లకు లోనై, దేశప్రజల ఆశలను తాకట్టు పెట్టినట్టు ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరించారని ఆయన విమర్శించారు. పాకిస్థాన్‌తో ఉన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో దేశ ప్రయోజనాలకు అనుకూలంగా కేంద్రం వ్యవహరించకపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.

### "ఇందిరాగాంధీలా ధైర్యం మోదీకి లేకపోయింది"

రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో మరింత తీవ్రతను కనబరుస్తూ, పాకిస్థాన్ విషయంలో కేంద్రం ప్రదర్శిస్తున్న మౌనానికే ఈ ప్రమాదకర ధోరణికి కారణమని పేర్కొన్నారు. 'గతంలో ఇందిరాగాంధీ అమెరికా సహా అంతర్జాతీయ ఒత్తిళ్లను లెక్కచేయకుండా పాకిస్థాన్‌తో యుద్ధాన్ని సాగించి భారతదేశ విజయాన్ని నిర్ధారించారు. కానీ ఇప్పటి ప్రధాని అమెరికా అధ్యక్షుల మాటలు వింటూ, దేశ భద్రతా విధానాన్ని బలహీనపరిచారు,' అని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రం ముద్ర వేసిన మార్గం సరిగ్గా లేదని అభిప్రాయపడ్డారు.

### "దేశ ప్రయోజనాల్లో రాజకీయాల్లేవు.. మద్దతు మా వంతు బాధ్యత"

దేశ సార్వభౌమత్వం, భద్రతల విషయంలో తాము రాజకీయ భేదాలు పక్కనబెట్టి కేంద్రానికి సంపూర్ణ మద్దతు తెలిపినట్టు సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో తెలంగాణ రాష్ట్రం, తన ప్రభుత్వం కేంద్రానికి బలమైన మద్దతుగా నిలిచినట్టు



తెలిపారు. 'ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సేనగా మేం కేంద్రానికి మద్దతు ఇచ్చాం. కానీ అప్పట్లోనే కేంద్ర మంత్రులు, ముఖ్యంగా కిషన్ రెడ్డి వంటి నేతలు గుంపులో దాక్కుంటూ, ప్రజలకు భరోసా ఇవ్వకుండా వ్యవహరించారు. మేం అయితే తొలిసారిగా పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం తిరంగా ర్యాలీ నిర్వహించిన వాళ్లం' అని అన్నారు.

### రాజీవ్ గాంధీ పాలన దేశానికి దిక్సూచి

రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ సేవలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, భారతదేశాన్ని ఆధునికత వైపు నడిపిన సుదూర దృష్టి కలిగిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. టెక్నాలజీ, విద్యుతీకరణ, ఐటి విప్లవానికి రాజీవ్ గాంధీ వేసిన పునాది వల్లే నేటి భారత్ ఎదిగిందన్నారు. 'ఆయన నేతృత్వంలో దేశం ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగింది. అటువంటి నాయకుడి వర్ధంతి రోజు, కేంద్ర ప్రభుత్వం దేశ ప్రయోజనాల్లో అప్రమత్తంగా ఉండకపోవడం బాధాకరం' అని వ్యాఖ్యానించారు.


### పాకిస్థాన్‌ను గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఇంకా ఉంది

తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యల వెనుక కేంద్రం విదేశాంగ విధానం, భద్రతా వ్యవహారాలపై ఉన్న అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. పాకిస్థాన్‌తో మాటల యుద్ధం కాకుండా, శక్తివంతమైన చర్యలతో దేశ ప్రజలకు భరోసా కలిగించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. రాజకీయ విభేదాలనైనా పక్కనపెట్టి, దేశ రక్షణ విషయంలో ప్రతిపక్షాలు, అధికార పార్టీ ఒకే గొంతుతో మాట్లాడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు

మొదటి పేజి తరువాయి

చేయడంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారు. దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల



ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేకపోయారు. మృతదేహాలను వెలికితీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. "మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? తులం బంగారం, నాలుగు వేల రూపాయల పింఛన్ల హామీ ఏమైంది? వీటిపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం" అని అన్నారు. చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తాయని, నిజాయతీ ఓడిపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నోటీసులు కేవలం చిల్లర ప్రయత్నాలని, దూదిపింజల్లా ఎగిరిపోతాయని కేటీఆర్ తేలిగ్గా కొట్టిపారేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారిని తిరస్కరించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# సంపాదకీయం

## సమతా భావం సాకారమయ్యేదెన్నడు

'మీరు షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తి అయినందుకు మిమ్మల్ని గౌరవించడం లేదు. మీరు దళితుడైనందువల్ల ఈ పదవి మీకు లభించలేదు. ప్రజాజీవనంలో ఎంతో అనుభవమున్న మీకున్న ప్రతిభ వల్లే మీకీ పదవి వచ్చింది' అని 1998లో తొలి దళిత స్పీకర్ అయిన జిఎంసి బాలయోగిని అభినందిస్తూ రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడు రామకృష్ణ సూర్యభాను గవాయి లోక్‌సభలో చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోదగ్గది. గత వారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పదవికి పూర్తి అర్హుడు. తండ్రి వారసత్వంలో బౌద్ధమతస్తుడుగా కొనసాగుతున్న జస్టిస్ గవాయి జస్టిస్ కెజి బాలకృష్ణన్ తర్వాత 18 సంవత్సరాలకు సీజేఐ అయిన రెండో దళితుడు. తనకు అర్హతలు ఉన్నప్పటికీ దళితుడినైనందువల్లే ఈ పదవి దక్కిందని జస్టిస్ బిఆర్ గవాయి 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైనప్పుడు అంగీకరించారంటే దేశంలో దళితులకు ప్రతి 10 ఏళ్లకో, 15 ఏళ్లకో ఏదో ఒక ఉన్నత పదవి ఇచ్చి కన్నీరు తుడవడం మన దేశంలో సాధారణమయిందని అర్థం చేసుకోవచ్చు. 'భారతదేశంలో ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే కాదు, ఒకే విలువ ఉండాలి' అని బాబాసాహెబ్ అంబేడ్కర్ చేసిన వ్యాఖ్యలు ఎప్పటికైనా నిజం అవుతాయని ఆర్ఎస్ గవాయి కలలు కన్నారు. కాని ఈ మాటలు ఇప్పట్లో నిజమయ్యే అవకాశాలు లేవని ఆయన కుమారుడు జస్టిస్ గవాయికి ఆదివారం నాడు మహారాష్ట్ర బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జరిగిన తీరును బట్టి అర్థమైంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ముంబై పోలీసు కమిషనర్ వంటి ఉన్నతాధికారులే హాజరు కాలేదు. 'మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి సీజేఐ వంటి ఉన్నత పదవికి ఎంపికైన తర్వాత రాష్ట్రానికి తొలిసారి వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం వారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలి. నేను నాకు లభించాల్సిన గౌరవం గురించి మాట్లాడడం లేదు. ఒక రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థకు ఇవ్వాల్సిన గౌరవం గురించి మాట్లాడుతున్నాను' అని ఆయన స్పష్టంగా చెప్పాల్సి రావడం విషాదకరం. ఇదే మహారాష్ట్రకు చెందిన జస్టిస్ డివై చంద్రచూడ్ సీజేఐ అయిన తర్వాత స్వరాష్ట్రానికి వెళ్లినప్పుడు ఇదే విధంగా ప్రోటోకాల్ ఉల్లంఘన ఎందుకు జరగలేదు? అత్యంత సంక్లిష్టమైన సమయంలో సీజేగా బాధ్యతలు చేపడుతున్న జస్టిస్ గవాయి కేవలం ఆరు నెలలే ఈ పదవిలో ఉంటున్నప్పటికీ తనదైన ముద్ర వేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అనుసరిస్తున్న వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. అంబేడ్కర్ అనుయాయుడుగా ఆయనతో పాటు బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఆర్ఎస్ గవాయి కుమారుడైన జస్టిస్ గవాయిపై రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ఉన్నది. ఆయన ఇచ్చే ప్రతి తీర్పును విమర్శకులు ఈ దృష్టితో చూసే అవకాశాలున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించిన బెంచ్‌లో ఉన్న జస్టిస్ గవాయి ఎస్సీ ఎస్టీ వర్గీకరణను కూడా సమర్థించారు. మానవహక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ ఇచ్చినా, మోదీపై చేసిన వ్యాఖ్యల ఆధారంగా రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడం సరైంది కాదని చెప్పినా, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ ప్రసాదించినా, నేరస్తుల ఇళ్లను వారు నేరాలు చేశారన్న కారణంగా కూలగొట్టడం 'రూల్ ఆఫ్ లా' కు వ్యతిరేకమని ప్రకటించినా జస్టిస్ గవాయి తనదైన ప్రజాస్వామిక వైఖరిని ఇప్పటికే తన తీర్పుల ద్వారా స్పష్టం చేశారు. దేశంలో ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవులు నిర్వహించడం అంత సులభం కాదు. ఉన్నత పదవుల్లో ఉన్న వారిని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడం కోసం రకరకాల శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో గత పది సంవత్సరాల్లో జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు ఆయనకు ముందున్నవారిలో కొందరు సీజేఐలు కూడా వివాదాస్పదులయ్యారు. అయినా రాజకీయ నాయకులతో పోలిస్తే న్యాయవ్యవస్థలో వివాదాస్పదులైన వారి సంఖ్య తక్కువే. అత్యంత క్లిష్టమైన సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి అయిన తెలుగు వాడు జస్టిస్ రమణ తన పదవిని కత్తిమీద సాములా నిర్వహించినా ఆయనకు లభించినంత ప్రచారం, ఆదరణ మరే సీజేఐకి లభించలేదు. జస్టిస్ రమణకు ఉన్న జనాదరణ చూసిన తర్వాత అంతటి ఆదరణ తనకు లభిస్తుందా అన్న అనుమానం తనకు కలుగుతోందని ఆయన తర్వాత సీజేఐ అయిన జస్టిస్ లలిత్... జస్టిస్ రమణ వీడ్కోలు సందర్భంగా అన్నారు. ఇటీవల జస్టిస్ రమణ పుస్తకం 'నారెటివ్స్ ఆఫ్ బెంచ్ ఎ జడ్జి స్పీక్స్' అన్న పుస్తకాన్ని జస్టిస్ బిఆర్ గవాయి ఆవిష్కరించినప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులే కాదు, దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో జస్టిస్ రమణ తన ఆదరణను ఏ మాత్రం కోల్పోలేదని అర్థమవుతోంది. న్యాయమూర్తులు ప్రజలకు దూరంగా ఒంటరిగా జీవించకూడదని, న్యాయవ్యవస్థ సామాన్యులకు అందుబాటులో ఉండాలని జస్టిస్ రమణ ఆశించారని, ఒకరకంగా జస్టిస్ రమణ 'ప్రజల న్యాయమూర్తి' అని జస్టిస్ బిఆర్ గవాయి ప్రశంసించారు. తాను, జస్టిస్ రమణ ఇద్దరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చామని, కుటుంబంలో ఎవరూ న్యాయవాది కాకపోయినా తాము న్యాయవాద వృత్తి చేపట్టి అంచెలంచెలుగా పైకి ఎదిగామని ఆయన చెప్పారు. న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయాలనే దీర్ఘకాలిక దృష్టితో జస్టిస్ రమణ పనిచేశారని, తాను ఆయన మార్గదర్శకత్వంలో నడుస్తానని జస్టిస్ గవాయి చెప్పడం గమనార్హం. జస్టిస్ రమణ హయాంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు చెందిన 9మంది న్యాయమూర్తులను నియమించారని, తొలిసారి సుప్రీంలో మూడోవంతు ప్రాతినిధ్యం మహిళలకు కల్పించారని ఆయన గుర్తు చేశారు.

# అఖిలపక్షం వేళ అనైక్యత!



దేశం కోసం సమష్టిగా కదలాల్సిన సందర్భాల్లో సైతం కలవలేనంతగా అధికార విపక్షాలు ఎడ మొహం పెడమొహంగా మారాయి. పెహల్‌గామ్‌లో గత నెల 22న ఉగ్రవాదులు సాగించిన మారణ కాండ మొదలు మన ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, ఈ నెల 10న కాల్పుల విరమణ, పాకిస్తాన్ దురాలోచనలూ వగైరా ప్రపంచానికి తెలియజెప్పేందుకు అధికార, విపక్ష ఎంపీలతో ఏర్పాటు చేసిన ఏడు అఖిలపక్ష బృందాల కూర్పు ప్రక్రియ వివాదాస్పదంగా మారటం దీన్ని చాటుతోంది. మన దేశంనుంచి సమష్టి స్వరం వినబడితే దాని ప్రభావం వేరుగా వుంటుంది. పాకిస్తాన్ సైతం ఇదే తరహాలో అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపటానికి సన్నాహాలు చేసుకుంటున్నది. కనీసం ఇందుకోసమైనా విభేదాలు పక్కనబెట్టి ఒక్కటై నిలబడదామన్న స్పృహ అటూ ఇటూ కరువవుతోంది. ఏ దేశంలోనూ ఇలా వుండదు. అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రం (డబ్ల్యూటీసీ)పై ఉగ్రదాడి మొదలు ఇందుకు ఎన్నయినా ఉదాహరణలివ్వొచ్చు. 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరుతో అమెరికా అఫ్గాన్‌ను వల్లకాడు చేసింది. చివరకు ఒరిగిందేమీ లేదు. అఫ్గాన్‌నుంచి అవమానకరంగా నిష్క్రమించాల్సి వచ్చింది. అయినా అక్కడి విపక్షం మౌనంగా ఉండిపోయింది. కానీ ఇక్కడలా కాదు. యూపీఏ హయాంలో ముంబైపై ఉగ్రదాడి, దానికి వెనకాముందూ జరిగిన అనేకానేక ఉదంతాల్లో మన దేశంలో అధికార పక్షంపై విపక్షం విరుచుకుపడటం, యక్షప్రశ్నలు వేసి ఇరుకున పడేసే ప్రయత్నం చేయటం రివాజుగా మారింది. యూపీఏ హయాంలో బీజేపీ విపక్షంలోవుండి ఏం చేసేదో, ఇప్పుడు కాంగ్రెస్ సైతం ఆ పనే చేస్తోంది. పుల్వామా ఉగ్రదాడి సమయంలో మరీ దారుణం. జవాన్ల త్యాగాలూ, వారు దెబ్బకు దెబ్బ తీసిన వైనమూ 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో చర్చనీయాంశంగా మారటం ఆశ్చర్యపరిచింది. ఈ ఉదంతాలను బీజేపీ తనకను కూలంగా మలుచుకునే ప్రయత్నం చేయగా, ప్రభుత్వ వైఫల్యంపై విపక్షం చాటింపు వేసింది. అయితే మన దేశంలోనూ ఒకప్పుడు అధికార, విపక్షాలు కలిసికట్టుగా పనిచేసిన ఉదంతాలు లేకపోలేదు. ఇందుకోసం ఎన్నడో 1971 నాటి భారత్%–%పాక్ యుద్ధం వరకూ పోనవసరం లేదు. 1994లో కశ్మీర్‌పై భారత్ వైఖరిని వివరించటానికి నాటి ప్రధాని పీవీ నరసింహారావు రూపొందించిన అఖిలపక్ష బృందానికి నేతృత్వం వహించింది అప్పటి విపక్ష నేత అటల్ బిహారీ వాజపేయి! పాతికేళ్ల క్రితం కార్గిల్ యుద్ధ సమయంలో నాటి బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమూ, కాంగ్రెస్‌తోసహా విపక్షాలూ దేశభద్రత కోసం కలిసికట్టుగా పనిచేశాయి. కానీ ఇప్పుడెందుకు పరస్పరం తప్పులు వెదుక్కొనే తాపత్రయాన్ని ప్రదర్శిస్తున్నట్టు? దేశంలో తక్షణం వచ్చే ఎన్నికలేమీ లేవు. అయినా పెహల్‌గామ్‌ను రాజకీయంగా వినియోగించుకోవటానికి అటూ ఇటూ పోటీపడుతున్నారు. త్రివిధ దళాల అధికార ప్రతినిధులు చెప్పేవరకూ ఆగకుండా ఇష్టానుసారం ఉన్నవీ లేనివీ ప్రచారం చేసి, విపక్షాలను పాకిస్తాన్ అనుకూలురుగా, దేశద్రోహులుగా చూపటానికి బీజేపీ శ్రేణులూ, సాను భూతిపరులూ చేయని ప్రయత్నం లేదు. తొలి ప్రధాని నెహ్రూ ఉదారంగా పాకిస్తాన్‌కు నదీజలాలు, భారీయెత్తున సొమ్ము కట్టబెట్టారని బీజేపీ నేతలు ఇంకా ఆరోపణలు గుప్పిస్తూనే వున్నారు. ఒకపక్క అఖిలపక్షాన్ని పంపుతూ మాట్లాడాల్సిన మాటలేనా ఇవి? వీటిని ఎలా ఎదుర్కొనాలో తెలియక ఇష్టానుసారం మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చులకనవుతున్నారు. యుద్ధ విమానాలు ఎన్ని కూలాయి... మనవైపు జరిగిన నష్టమెంత అంటూ రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఇవి అడగకూడని ప్రశ్నలేమీ కాదు... కానీ అందుకు తగిన వేదికను ఎంచుకోవాలని కూడా ఆయనకు తోచదు. ఇంతకూ అఖిలపక్ష బృందాల కూర్పుపై ఇంత వివాదం ఎందుకొచ్చినట్టు? విపక్షాలను విశ్వా సంలోకి తీసుకుని, వారు పంపిన పేర్లనుంచి ఎంపికచేసే కనీస మర్యాద అధికార పక్షం పాటించివుంటే సమస్య తలెత్తేది కాదు. విపక్షానికి ఆలోచించే శక్తిసామర్థ్యాలు లేవన్నట్టు సర్కారు ప్రవర్తించింది. కాంగ్రెస్ పార్టీ నలుగురు సభ్యుల పేర్లు పంపితే వారిలో ఒక్కరినే ఎంపిక చేసింది. పోనీ సర్కారు ఎంచుకున్నది కూడా సమర్థుల్నే కదా అనే సర్దుబాటు ధోరణి కాంగ్రెస్‌కు లేదు. అసలు ఆ పార్టీ నుంచి వెళ్లిన జాబితాలో సల్మాన్ ఖుర్షీద్, శశిథరూర్, మనీష్ తివారీ తదితరుల పేర్లు ఎందుకు లేకుండా పోయినట్టు? సీనియర్ నేత ఖుర్షీద్‌ను ఎంపిక చేసిన ప్రభుత్వం తీరా ఆయన సీనియారి టీని కాదని జేడీ(యూ) నేత సంజయ్ ఝాకు సారథ్య బాధ్యతలు ఎందుకిచ్చినట్టు? సమష్టి స్వరం వినబడాల్సిన ఈ సమయంలో ఇన్ని లుకలుకలుండటం మంచిదేనా? ఇంత రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ చివరకు ఈ వివాదాన్ని పొడిగించదల్చుకోలేదని చేతులెత్తేసింది. కానీ ఎప్పుడూ వీరంగం వేసే అలవాటున్న తృణమూల్ మాత్రం ప్రభుత్వం ఎంపిక చేసిన సభ్యుణ్ణి తప్పుకోమని చెప్పింది. దాంతో ప్రభుత్వం తగ్గి ఆ పార్టీ అధినేత మమతా బెనర్జీ సూచించిన నేతకు స్థానం కల్పించింది. అఖిలపక్షం పంపటంలోని ఉద్దేశమే సమష్టితత్వాన్ని, ఈ దేశ సంకల్పాన్ని, పాకిస్తాన్ కుయుక్తులను చాటడానికైనప్పుడు సభ్యుల ఎంపిక వివాదాస్పదం కాకుండా ప్రభుత్వం చూడాల్సింది. ఈమధ్య ఆపరేషన్ సిందూర్ మొదలుకొని పార్టీ వైఖరికి భిన్నంగా పలు ప్రకటనలిస్తూ సంచలనం సృష్టిస్తున్న శశిథరూర్‌ను కాంగ్రెస్ ఎంపిక చేయకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ ఆయన్ను ఏరికోరి ఎంపిక చేయటం కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టడానికేనన్న విషయంలో ఎవరికీ సందేహం అక్కర్లేదు. ఏదేమైనా ఇలాంటి సంక్షోభ సమయాల్లో అవసరమైన సంయమనం, హుందాతనం ఇరువైపులా కనబడకపోవటం దురదృష్టకరం

# విశ్వ వేదికలపై తెలంగాణ తేజం



రాజకీయ నాయకులపై విశ్వాసం కలిగేది వారికి ఉన్న పదవితో కాదు, వాళ్లు చేసే పనులతో. ముమ్మాటికీ ఇదే నిజమని నిరూపిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్). గత కొన్నేండ్లుగా అంతర్జాతీయంగా ఆయనకు లభిస్తున్న గౌరవమే అందుకు తార్కాణం. ప్రపంచస్థాయి వేదికల నుంచి కేటీఆర్‌కు వరుసగా ఆహ్వానాలు అందుతున్నాయి. గ్లోబల్ ఫోరమ్‌లకు ఆహ్వానితుడిగా ఆయన ఎంపికవుతున్నారు. తద్వారా తెలంగాణ అభివృద్ధి నమూనాను ప్రపంచం ముందుంచే అవకాశాన్ని ఆయన తరచూ పొందుతున్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగంలో ప్రపంచహబ్‌గా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమెరికా, యూరప్, మధ్యప్రాచ్య దేశాలు, ఆసియా పర్యటనల ద్వారా కేటీఆర్ విదేశీ పెట్టుబడులను ఆకర్షించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ కంపెనీలకు నూతన గమ్యంగా మార్చారు. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వంటి అంతర్జాతీయ సదసుల్లో పాల్గొనడం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. అంతేకాదు, తద్వారా దేశానికీ పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. అయితే, తాజాగా కేటీఆర్ మరో అంతర్జాతీయ ఆహ్వానాన్ని అందుకోవడం ముదావహం. లండన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ 'ఆటోమొబైల్–ఇంజినీరింగ్ సర్వీసెస్ సంస్థ ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్' యూకేలోని వార్విక్ టెక్నాలజీ పార్క్‌లో ఏర్పాటుచేసిన తమ నూతన కేంద్రాన్ని ప్రారంభించవలందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ఈ నెల 30వ తేదీన ఆయన ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటుచేసిన ప్రముఖ కంపెనీ కేంద్రాన్ని కేటీఆర్ ప్రారంభించనుండటం తెలంగాణకు గర్వకారణం. తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ, ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్‌లో అగ్రగామిగా తీర్చిదిద్దిన కేటీఆర్ నాయకత్వాన్ని గుర్తించిన పీడీఎస్ఎల్ తమ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించుకోవడం గర్వకారణంగా భావిస్తున్నది. ఇదిలా ఉంటే, తెలంగాణకు చెందిన వ్యక్తికి ఈ గౌరవం దక్కడం రాష్ట్రానికి గర్వకారణం అని తెలంగాణవాదులు భావిస్తున్నారు. కేటీఆర్‌కు ఇటీవల మరో అంతర్జాతీయ గౌరవం లభించింది. ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జూన్ 20, 21 తేదీల్లో నిర్వహించనున్న 'ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్–2025' సదస్సుకు ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ ఫోరమ్ యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద వేదికగా గుర్తింపు పొందింది. కేటీఆర్ అనుభవాలు, ఆలోచనలు ఈ సదస్సులో పాల్గొనేవారికి ప్రేరణగా నిలుస్తాయని ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ సేఠి చెప్పడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలతో తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారాయి. తెలంగాణలో నాయకత్వం మారింది. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఐటీ, పారిశ్రామికరంగాల్లో కేటీఆర్ చేసిన అవిరళ కృషికి గాను ఇప్పటికీ అంతర్జాతీయంగా ఆయనకు ఆహ్వానాలు అందుతున్నాయి. ఇది ఆయన ప్రతిభకు, దూరదృష్టికి దక్కిన గౌరవంగానే భావించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నది. ఐటీ, పరిశ్రమల శాఖలకు మంత్రులుఉన్నారు. అయినా వారిని కాదని, విదేశీ పారిశ్రామిక దిగ్గజాలు, పలు సంస్థలు కేటీఆర్‌ను విశ్వసించడం ఆయన పనితనానికి, నిజాయితీకి, నిబద్ధతకు నిదర్శనం. ఇలాంటి ఆహ్వానాలు అధికారంలో ఉన్నప్పుడు అందుకోవడం సర్వసాధారణమే. కానీ, అధికారంలో లేకున్నా ఆయా సంస్థలు కేటీఆర్ వాక్చాతుర్యాన్ని ప్రపంచ వేదికలపై వినాలనుకోవడం కేటీఆర్ ప్రతిభను తెలియజేస్తున్నది. ప్రపంచ ఆర్థిక వేదిక, ఇతర గ్లోబల్ ఇండస్ట్రీ కార్యక్రమాలకు కేటీఆర్‌కు ఆహ్వానాలు రావడం%ా% తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి చర్యలు ఇంకా గ్లోబల్ వ్యాపారవర్గాల్లో ప్రేరణగా నిలుస్తున్నాయని చెప్పేందుకు ఉదాహరణలుగా మనం చెప్పవచ్చు. ఇటీవల జెనీవా, లండన్, సింగపూర్ వంటి నగరాల్లో నిర్వహించిన పారిశ్రామిక సదస్సుల్లో కేటీఆర్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. ఆయా దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపారు. తెలంగాణ నమూనా గురించి ఆయా వేదికలపై కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణలో ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రపంచస్థాయి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిపై ఉన్న దృష్టిని విదేశీ పరిశ్రమలు గుర్తించాయి. అందుకే యూకేలోని ఈ ప్రఖ్యాత కంపెనీ తమ తాజా సంస్థ ప్రారంభోత్సవానికి కేటీఆర్‌ను ఆహ్వానించిందని చెప్పవచ్చు. అంతేకాదు, 2022 లోనూ స్విట్జర్లాండ్ డబ్ల్యూఈఎఫ్ సదస్సులో తెలంగాణ ప్రతినిధిగా కేటీఆర్ హాజరయ్యారు. ఆ వేదికగా కేటీఆర్ ప్రసంగంపై అంతర్జాతీయ మీడియా స్పందించింది. దీంతో వివిధ కంపెనీల ప్రతినిధులతో వాణిజ్య సంబంధాలు ఏర్పడ్డాయి. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఒక నాయకునిలో ఉన్న గ్లోబల్ విజన్‌ను బయటపెట్టాయి. కేటీఆర్‌ను ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, అభివృద్ధి కాముకుడిగా యావత్ ప్రపంచం చూస్తున్నది. అందుకే ఇలాంటి సదస్సులు కేటీఆర్‌ను ప్రత్యేకంగా చూస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర ఈ ఆహ్వానాల ద్వారా మరింత దృఢమవుతున్నదనడంలో సందేహం లేదు. సాధారణంగా అధికారం కోల్పోయిన తర్వాత చాలామంది నాయకులు కనుమరుగవుతారు. కానీ, కేటీఆర్ మాత్రం అలాంటి నాయకులతో జతకలవడం లేదు. కేటీఆర్ నాయకత్వాన్ని యావత్ ప్రపంచం గుర్తిస్తున్నదనడానికి, కేటీఆర్ తెలంగాణ భవిష్యత్తు నాయకుడు అనడానికి ఇది నిదర్శనం. రాజకీయ పరిభాషలో 'అధికారమే శక్తి' అని చాలామంది భావిస్తారు. కానీ, అది అబద్ధమని, అధికారం లేకపోయినా విశ్వవేదికల విశ్వాసాన్ని చూరగొనవచ్చునని కేటీఆర్ నిరూపిస్తున్నారు.

# అడుసు తొక్కనేల.. కాలు కడుగనేల?




తొక్కడం ఎందుకు.. కడిగే ప్రయత్నం చేయడం దేనికి? తొక్కిన తర్వాత అంటకుండా ఉంటుందా.. కడిగినా మరకలు కనిపించకుండా పోతాయా? తొక్కేముందే ఆలోచించాలి.. తొక్కిఅడుసు తొక్కనేల.. కాలు కడుగనేల? న తర్వాత ఆలోచించాల్సిన అవసరం ఏ మాత్రం అక్కర్లే. కీర్తికిమరకలంటిస్తానంటే అపకీర్తి మూటగట్టుకోవాల్సిన పరిస్థితే. అపకీర్తిని అపరకీర్తిగా భావిస్తానంటే చరిత్రహీనమే. అతిథిదేవో భవఅన్న ఆదర్శ జీవనం నాది. తల్లిదండ్రుల తర్వాత అంతటి గౌరవం అతడికి. అలాంటివారికి మర్యాద చేస్తే తప్పుబట్టే అవకాశమే లేదు. కానీ, తలవంచే మాదిరి మర్యాదను అప్పగిస్తానంటేనే తప్పక తప్పుబట్టాల్సిందే. తరాల ముందు వంచుకు నిలబడాల్సిందే. విమర్శకు సహనం ఉంటుంది.. పొగడ్తకు హద్దుంటుంది. శృతిమించనంత వరకు ఏదైనా ఇంపే.. పరిధులు దాటితే ముమ్మాటికీ కంపే. చేసింది తప్పని ఎవరూ తేల్చాల్సిన అవసరం లేదు. చెప్పాల్సిన అవసరం అంతకన్నా లేదు. జరిగిన దానిని దిద్దుకునే యత్నం చేస్తే సర్లే అనుకుంటారు గానీ, పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టుగా చేసిందే చట్టం.. నడిచిందే మార్గం అన్నట్టుగా వ్యవహరిస్తే కీర్తి మూటగట్టుకోవడం ఏమో గానీ, అపకీర్తిని మోయాల్సిన అవశ్యం ఏర్పడుతుంది. చెంబివ్వడం వేరు, చెంబులో నీళ్లు నింపి అందివ్వడం వేరు. నీళ్లను చెంబుతో ఒలకబోస్తూ తడపడం ఇంకా వేరు. సాక్షిభూతాలుగా దృశ్యాలు కనిపిస్తున్నా దబాయింపులకు దిగడం దౌర్భాగ్యంగానే పరిగణించాల్సిందే. నీళ్లిస్తే తప్పనే సమాజమే కాదిది. తుడిచేందుకు తువాలు ఇస్తే గర్వంగా భావించే తాలూకిది. వచ్చినవారు అతిథులు కానే కాదు.. ముందుందు మాట్లాడుకోవచ్చు గానీ, ప్రస్తుతానికి వారితో ఒనగూడే విషయమై స్పష్టతే లేదు. ఇంటికొచ్చినవారు అతిథులే అనుకోవడం సరే గానీ, వచ్చిన ప్రతి ఒక్కరూ అతిథులే అనడం సరికాదు. వచ్చినవారికి కడుపు నింపడంలో తప్పు లేదు.. తప్పు కానే కాదు. కానీ, సంప్రదాయాలు మరిచి వచ్చినవారి ముందు సాగిలపడేలా వ్యూహరచన చేసిన తీరే బాధాకరం. ఆలోచన ఎవరిదో, అనుకరణ మరెవరో గానీ, ఆడపడుచులతో పాదాలపై నీళ్లు పోయిస్తూ తుడుచుకునేందుకు తువాలు అందిస్తున్న తీరు, అందునా స్వయంగా తుడుస్తున్న తీరు హేయం. అడుసు తొక్కనేల.. కాలు కడుగనేల..? చూడకుండా కాలేస్తే చూసీచూడనట్టుగానే వ్యవహరించేవారేమో గానీ, చూసి మరీ కార్యానికి శ్రీకారం చుడితే బానిసత్వపు బీజాలకు ప్రేరణగా భావించాలా.. బరితెగింపు కార్యానికి గిరిగీసిన తీరు అనాలా? వాదనలు అక్కర్లేదు.. ప్రతివాదనలకు తావులేదు. కాళ్లకు నీళ్లివడం వేరు, కాళ్లు కడిగి తుడవడం మరింకా వేరు. తప్పొప్పులు.. మానమర్యాదలు.. సమయాన్ని బట్టి, సందర్భాన్ని అనుసరించి స్వీకరణ, సమర్పణలు జరగాలే తప్ప అసందర్భంగా, అన్యాక్రాంతంగా అన్నీ చేస్తానంటే అపహాస్యం తథ్యం, అపకీర్తి నిత్యకృత్యం. కాకతీయ రాజుల పాలనాసామర్థ్యం, కళాఖండాల సృష్టిని పెంచిపోషించిన ఔన్నత్యం, శత్రుమూకలపై ప్రదర్శించే పౌరుషం, ప్రజల జీవన విధానం, నరనరాన జనం జీర్ణించుకున్నపట్టుదల, పౌరుషాల గురించి ఎంత చెప్పినా తక్కువే. మాటకోసం ప్రాణాలైన వదులుకునే మడమతిప్పని తనం ప్రాంతవాసుల సొంతం. అతిథులను గౌరవించాలన్నా, మర్యాదలు ఇచ్చిపుచ్చుకోవాలన్నా ఓరుగల్లు బిడ్డల తర్వాతే ఎవరైనా. ఈ విషయాలను ప్రకటించడంలో అతిశయోక్తి కాదు, అతి అస్సలే లేదు. మంచికి తలవంచే తీరు, చెడు ఎదురైతే నిలదీసే ధైర్యశాలురు. రామప్ప ఓ కీర్తి కిరీటం. చరిత్రను సమస్తులకు బోధిస్తూ, ప్రత్యక్షులకు కంటికింపుగా కనిపిస్తూ తన స్థాయిని విశ్వవ్యాప్తంగా నిలుపుకొంటున్న అత్యద్భుతం. పేరు వింటేనే ఓ మధురం, కళారూపు చూస్తే మహదానందం. భంగిమల భవితవ్యం తేల్చడానికి, శిల్పాల సౌందర్యం తరచిచూడటానికి.. ఎంతకీ అంతుచిక్కనిదిగానే ఉంది, ఎప్పటికీ తేలని మహా రహస్యంగానే మారింది. ఒళ్లంతా కళ్లు చేసుకొని చూసినా, అణువణువు తడిమినా అర్థంగాని విషయాలెన్నో.. ఆ మాటకొస్తే విశేషాలు లెక్కకు మిక్కిలి. కట్టడమే ఓ మిస్టరీ. ఇసుకలో పేర్చిన కూర్పు.. ఎక్కడా కించిత్ వంకపెట్టడానికి కూడా అవకాశం కల్పించని కళాకారుల నైపుణ్యం.. శతాబ్దాలు గడిచినా చెక్కుచెదరని నిర్మాణ కౌశలం.. అన్నీ వింతలే, ఎన్నెన్నో ప్రత్యేక తీరుతెన్నులు. చరిత్ర గురించి, వీరనారీత్వం గురించి చెప్పడం మళ్లీ మళ్లీ వల్లె వేయడమే. తెలంగాణ బిడ్డ తెగిస్తే ఏం జరిగిందో మేడారానికి తెలుసు, ఐలమ్మ వారసులకు ఎరుక, బతుకు లేదని పాతేయాలని చూసినా ప్రపంచమంతా చుట్టొచ్చిన బతుకమ్మకు అంతకుమించి తెలుసు. గతం ఇంతకన్నా ఎంతో మధురం, మరెంతో ఘనం. అంతెందుకు మొన్నటిమొన్న కిరణుడు హెలీకాప్టర్ దిగీదిగంగానే రాళ్లిసిరిన రాయినిగూడెం, కుర్చీ నుంచి రోశయ్యను కదలకుండా చేసిన విధానం, అహంకారపు ఆంధ్రా పెత్తందారీని అడుగడుగునా నిలువరించిన పౌరుషపు నేలగా దీన్ని సమస్త జగత్తు చూసినదే. ఇంటికొచ్చిన అతిథులను కడుపునిండా సత్కరించి సాగనంపే సంప్రదాయం తెలంగాణ సొంతం. మర్యాద ఇచ్చిపుచ్చుకోవడంలో ఈ ప్రాంత ప్రజల తర్వాతే ఎవరైనా, ఎంతటి వారైనా. అంతటి ఘనకీర్తిని కాళ్లబేరానికి పెడితే చరిత్ర క్షమిస్తుందా.. తరాలు అంత తేలిగ్గా మర్చిపోతాయనుకోవాలా? పాలన– పథకాలు, మంచి–చెడు, రాజకీయం– రాజసం, వాదనలు– వితండవాదాలు, ఆరోపణలు–ప్రత్యారోపణలు, దుమ్మెత్తిపోసుకోవడం– ఒళ్లంతా పూసుకోవడం, అధికారం–ప్రతిపక్షం, ఇంటా–బయట.. ఇలా మనకు మనంగా ఎన్నైనా భరిస్తాం. ఇంట్లో ఎన్ని లొల్లులున్నా బయటకు మాత్రం ఒక్కటిగానే అనే తీరుకు పేటెంట్ మనమే. పరాయి ముందు అంతా ఒక్కటనే బడాయి చూపాల్సిందే, చూపుతున్నాం, చూపుతాం కూడా. కానీ, కాళ్లబేరానికి పెట్టి, త్యాగజీవి ఔన్నత్యాన్ని తాకట్టు పెడతానంటే ఇంటివాడైనా మంటల్లె గలిపే రక్తం ఇక్కడి సొంతమే. రామలింగేశ్వరుడి సాక్షిగా హేమాహేమీల సౌజన్యంలో అందాల ఆరబోతకు వచ్చిన అతివలకు అతిథి మర్యాదల్లో సాష్టాంగపడిన తీరుకు సమస్తులు

# భక్తిశ్రద్ధ లతో ప్రారంభమైన హనుమాన్ జయంతి వేడుకలు

**-నేడు కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి రథోత్సవం**

**- పూజారి వడ్ల ప్రహ్లాదు**



తుగ్గలి : కిష్టాపురం కొండలలో వెలసిన కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు వడ్ల కుటుంబం వారి ఆధ్వర్యంలో ఘనంగా, భక్తిశ్రద్దలతో ప్రారంభించినట్లు పూజారి వడ్ల ప్రహ్లాదు తెలిపారు. బుధవారం మండలకేంద్రమైన తుగ్గలిలో ఆయన మాట్లాడుతూ వేకువ ఝాముున వడ్ల కుటుంబం వారు కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి మూలమూర్తికి పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, తమలపాకుల పూజలు, అర్చనలు చేసి మంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదల వితరణ గావించారని తెలిపారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా వేకువ ఝామున వడ్ల కుటుంబం వారిచే కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి మూలమూర్తికి పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, తమలపాకులతొ పూజలు చేసి, కుంకుమ అర్చనలు చేసి మంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదల వితరణ గావిస్తామని ఆయన తెలిపారు. ఉదయం పది గంటలకు కళశోత్సవము కార్యక్రమం నిర్వహించి, భక్తులకు అన్నప్రాసద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం కుంభోత్సవము, రథోత్సవము కార్యక్రమం నిర్వహించి, స్వామి వారి ప్రతిమను ట్రాక్టర్ పై వేంజేసి, తుగ్గలి గ్రామ ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాత్రికి భజన పోటీలు నిర్వహిస్తామన్నారు. భక్తాదులు ఈ వేడుకలలొ పాల్గొని, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి, కిష్టాపురం శ్రీఆంజనేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# ప్రకాశం పంతులు విగ్రహానికి జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నాం :- యంకే నాగరాజురావు

## సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలి



పత్తికొండ : టంగుటూరు ప్రకాశం పంతులు వర్ధంతి సందర్బంగా నెల్లూరు లో ఆయన విగ్రహానికి జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యంకే నాగరాజురావు తెలిపారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని స్వగృహంలొ ఆయన మాట్లాడుతూ టంగుటూరు ప్రకాశం పంతులు వర్ధంతిని నెల్లూరు జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున జిల్లా అధికారులు ఆయన విగ్రహానికి నివాళులు అర్పించలేదని, కనీసం విగ్రహం చుట్టూ ఉన్న చెత్తచేదారం, ఖాళీ ప్లాస్టిక్ బాటిల్లు కూడా తీసివేయలేదని, కొందరు మద్యం త్రాగి పరిసరాలను అశుభ్రం చేసినా అధికారులు స్పందించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన పై పూర్తి విచారణ చేసి, టంగుటూరు ప్రకాశం పంతులు వర్ధంతిని నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరురు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేశాయ్ కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవి నాగరాజురావు, మైనంపాటి చంద్రశేఖర్, అన్నదానం వెంకటరమణ తదితరులు పాల్గోన్నారు

# ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నిరంతర ప్రజా సేవకుడు

**సత్య వేడు అభివృద్ధి కొరకు అహర్నిశల కృషి చేసే ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం భరణి బాస్**





వరదయ్య పాలెం :సత్యవేడు నియోజకవర్గం లో అభివృద్ధి చేయాలన్న సంకల్పం తో నిరంతర కృషి సీలుడు, ప్రజా ప్రయోజనాలే ప్రాణంగా భావించే ప్రజా నాయకుడు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టీడీపీ అధినేత ముఖ్య మంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ అశీసులతో సత్యవేడు ప్రజల మద్దతు, ఆదర అభిమానాలతో గెలుపొందిన ఎమ్మెల్యే ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి గా , జిల్లా అధికారులను నిత్యం కలుస్తూ నియోజకవర్గం లో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గూర్చి అధికారుల ద్రుష్టి కి తెలియ జేస్తున్నారు, ప్రజల కు నిత్యం అందుబాటులో ఉంటూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా భావించే ఎమ్మెల్యే సత్యవేడు నియోజకవర్గం కు వరం అని అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం భరణి బాస్ అన్నారు అదేవిధంగా సత్యవేడు ఎస్సీ నియోజకవర్గంలో బయటి వారి పెత్తనం సరికాదని, సత్య వేడులో ఉన్నటువంటి సంపద, మట్టి, గ్రావెల్, తెలుగు గంగ కాలవ కట్ట మట్టి, తమిళనాడుకు తరలించి సొమ్ము చేసుకోవడానికి ఈ కుట్రలు కుతంత్రాలు వెన్నుపోటు రాజకీయాలుగా, తెరమీదకి తీసుకొస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రజా సంపదను కొల్లగొట్టే హక్కు ఎవరిచ్చారు , ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గంలో పెత్తందారుల కు పని ఏంటి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వారిని ప్రజలు గమనిస్తున్నారు సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పే దానికి సిద్ధంగా ఉన్నారు అంటూ అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గురవం భరణి బాస్ వ్యాఖ్యానించారు

# కొత్తపల్లి మండలంలో బెల్ట్ షాపుల హవా -

## ఎమ్మెల్యే అనుచరులకు పోలీసులు మద్దతు?



ఆత్మకూరు : కొత్తపల్లి, మే 21: ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం విక్రయం కేవలం ప్రభుత్వ ప్రమాణిత కౌంటర్ల ద్వారానే జరగాల్సి ఉన్నప్పటికీ, కొత్తపల్లి మండలంలో ఎమ్మెల్యే అనుచరులు బెల్ట్ షాపుల నిర్వహణలో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. స్థానికుల అభిప్రాయాల ప్రకారం, ఎమ్మెల్యే వర్గానికి చెందిన మద్యం షాపులో మద్యం తీసుకుని మాత్రమే బెల్ట్ షాపులు నడిపించాలని సివిల్ పోలీసులు ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఒక షాప్ నిర్వాహకుడైన సాంబశివ గౌడ్, ఈ వివక్షకు గురవుతున్నట్లు పోలీసులను ఆశ్రయించగా, వారు "మేమేమి చేయలేము, ఎమ్మెల్యే అనుచరులతో మాట్లాడండి" అంటూ చేతులెత్తేసినట్లు సమాచారం. దీంతో పోలీసుల. తీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో, ఎమ్మెల్యే వర్గానికి చెందిన షాపుల్లో మద్యం బహిరంగంగా ఆటోల ద్వారా తరలిస్తూ పక్కా గ్రామాల్లో బెల్ట్ షాపులు నడుపుతున్నా, పోలీసులు మౌనంగా తలూపుతున్నారు. మరోవైపు, ఇతర వ్యక్తులు ఇదే పనిని చేస్తే మాత్రం పోలీసులు కేసులు నమోదు చేసి దాడులు జరుపుతున్నారు. స్థానికులు ఈ పరిస్థితిని తీవ్రంగా విమర్శిస్తున్నారు. "ప్రభుత్వ నిబంధనలు అందరికీ ఒకేలా వర్తించాలే తప్ప, ఒక వర్గానికి ప్రత్యేక అనుమతులు ఎలా?" అని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం స్పందించాల్సిన అవసరం ఏర్పడిందనీ పోలీసుల తీరుపై విచారణ చేపట్టి, న్యాయమైన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

# జూన్‌లోనే 3 నెలల రేషన్ పంపిణీ చేయూలని కేంద్రం ఆదేశాలు.




సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర సర్కార్ కసర త్తు 5.25 లక్షల టన్నుల సన్నబియ్యం అవసరమని అంచనా మిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు ఆదేశాలు హైదరాబాద్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మూడు నెలల రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలన్న కేంద్రం ఆదేశాలతో సివిల్సప్లై ఆఫీసర్లు రంగంలోకి దిగారు. వర్షాకాలంలో వరదలు, ఆహార ధాన్యాల నిల్వ, రవాణాలో ఇబ్బందుల నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని అన్ని రాష్ట్రాల సివిల్ సప్లై ఆఫీసర్లకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్‌సింగ్ లెటర్ రాశారు. మే 31లోగా లబ్ధిదారులకు రేషన్‌అందించాలని, ఇందుకోసం ముందస్తు బియ్యం లిఫ్టింగ్, పంపిణీ ప్రక్రియలో ఎఫ్‌సీఐ గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### 5.25 లక్షల టన్నుల సన్నబియ్యం కావాలె

రాష్ట్రంలో మే నెల కోటా రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో జూన్‌లో మూడు నెలల కోటాను విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్లు సమాచారం. ఈ మేరకు మూడు నెలలకు కావాల్సిన సన్నబియ్యాన్ని సమకూర్చుకునేందుకు సివిల్ సప్లై ఆఫీసర్లు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్టేజ్ -1, స్టేజ్2 గోదాముల్లో మే నెల పంపిణీకి పోగా ఇంకా ఎన్ని టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయనే వివరాలు సేకరిస్తున్నారు. వీటి ఆధారంగా జూన్, జులై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన రేషన్ కోటాను జూన్‌లోనే పంపిణీ చేసేలా ప్రణాళిక తయారు చేస్తున్నారు. ప్రతినెలా 1.75 లక్షల టన్నుల బియ్యం అవసరమైన నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించి సుమారు 5.25 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతాయని భావిస్తున్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కారణంగా గోడౌన్ల నుంచి సన్నబియ్యం నిల్వలను సమీకరించనున్నారు. ఈ క్రమంలోనే సన్న వడ్ల మిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు సివిల్ సప్లై ఆఫీసర్లు ఆదేశాలు జారీ చేశారు.

# కూటమి ప్రభుత్వం బెస్తలకు రాజకీయ గుర్తింపునివ్వాలి.. అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర కో కన్వీనర్ టి. సాయి ప్రదీప్





(కర్నూలు) : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో బెస్తలకు రాజకీయ గుర్తింపుని ఇవ్వాలని పార్టీ పదవుల్లో నామినేటెడ్ పదవుల్లో రాష్ట్రంలో బెస్తలు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కర్నూలు పట్టణంలోని జిల్లా కాంపౌండ్ సమీపంలో గల బ్రహ్మరెడ్డి ప్రజా వైద్యశాల కాన్ఫరెన్స్ హాల్లో భగవాన్ శ్రీ వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి బెస్త ల ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు., అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దాదాపు 75 సంవత్సరాలు దాటుతున్న నేటికీ కూడా బెస్తలు కనీసం చిన్నచిన్న పదవుల్లో కూడా రాలేకపోతున్నారని.. కనీసం వారికి జనాభా నిష్పత్తి ప్రకారం రావలసిన రాజ్యాంగపరమైన పదవులు ఎమ్మెల్యే, ఎంపీ,ఎమ్మెల్సీ,లాంటి పదవులు కోల్పోయినప్పటికీ కనీసం రాష్ట్రస్థాయి చైర్మన్లు,కానీ డైరెక్టర్లు,గాని నియమించ పోవడం బాధాకరమైన ఆవేదన వ్యక్తం చేశారు... కనీసం త్వరలో ప్రకటించబోయే మార్కెట్ యార్డ్ చైర్మన్ లు, దేవస్థానం చైర్మన్లు, రాష్ట్ర స్థాయి చైర్మన్లు తో పాటు పార్టీ పదవులలో బెస్తలను నియమించాల్సిన బాధ్యత రాష్ట్ర కూటమి ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని ఆయన తెలియజేశారు... ఎందుకంటే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బెస్తలు గెలుపు ఓటములు శాసించే స్థాయిలోఉన్నారని వారికి తగిన గుర్తింపు ఇవ్వ లేనప్పుడు భవిష్యత్తులో స్థానిక ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.... ఇప్పటికే స్థానికంగా బెస్తలకు గుర్తింపు లేకపోవడంతో వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వారి ఆవేదన అర్థం చేసుకోవాల్సిన బాధ్యత కూడా కూటమి ప్రభుత్వంపై ఉందని అన్నారు..... త్వరలో బెస్తల సమస్యలపై.. బెస్త రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలపై బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి గారికి అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు... త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి అఖిల భారత బెస్త మహాసభ కమిటీలు. గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో,జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, కమిటీలు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అనుబంధం విభాగాలైన మహిళా, యువజన, విద్యార్థి, ఐటీ విభాగాలు ఏర్పాటు చేసి బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు... అనంతరం రాయలసీమ ఇన్చార్జి మిడుతూరు శ్రీనివాసులు మాట్లాడుతూ బెస్తలు రాజకీయ చైతన్యం కాలేనంత కాలం వ్యక్తులకు రాజకీయ భవిష్యత్తు కాదని వాళ్లకు రావాల్సిన విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల వాటా కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మత్స్యకార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరరావు, రాయలసీమ విద్యార్థి యువజన పోరాట నాయకుడు బెస్త ఉదయ్, తెలుగుదేశం పార్టీ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు పీజీ వెంకటేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆనంద్ రాజ్, రాష్ట్ర నాయకులు దేవలాపురం జయన్న, జిల్లా నాయకులు ఎద్దుల వెంకటేశ్వర్లు,తెలుగుదేశం పార్టీ కర్నూలు నగర బీసీ సెల్ కార్యదర్శి కొత్తిమీర వెంకటేశ్వర్లు, జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గ్యాస్ శ్రీనివాసులు, గంగపుత్ర ఉచిత పరిచయ వేదిక అధ్యక్షులు, రాధాకృష్ణ రాఘవేంద్ర, నారాయణ, సుబ్రహ్మణ్యం, పరమేష్,మల్లికార్జున బెస్త సంఘం నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్ర హస్త కళల చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన - జనసేన నేతలు..




ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించిన శుభ సందర్భంగా.. తిరుపతి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు సుమన్ బాబు బుధవారం టెంపుల్ టౌన్ వారి నివాసంలో జనసేన నేతలు 27 వార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆది, సుధాకర్, సుమంత్, పవన్ కుమార్, శివ లతో కలిసి పళ్ళ బోకే ను అందించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ యొక్క ఆశయ సాధనకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని దిశ నిర్దేశించారు.

# వరదయ్యపాలెం తహశీల్దారు గా బాధ్యతలు చేపట్టిన సుదీర్ రెడ్డి

## సత్యవేడు కు బదిలీ అయిన వరదయ్యపాలెం తహసిల్దార్ రాజశేఖర్



వరదయ్య పాలెం : గత కొన్ని రోజులకు వరదయ్యపాలెం తహసిల్దార్ రాజశేఖర్ బదిలీపై నెలకొన్న ఊహగానాలు ఎట్టకేలకు నిజమయ్యాయి. ఆమెరకు అనుకున్న విధంగానే తహసిల్దార్ రాజశేఖర్ ను సత్యవేడుక బదిలీ చేశారు. ఆయన స్థానంలో .. వడమాలపేట మండలంలో పనిచేస్తున్న తహశీల్దారు సుదీర్ రెడ్డి ని వరదయ్యపాలెం కు బదిలీ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. దీంతో రెండు నెలలకు పైగా ఇంచార్జ్ పాలనలో కొనసాగిన సత్యవేడు తహసిల్దార్ కార్యాలయం కు రెగ్యులర్గా తహసిల్దార్ ను నియమించడంతో ఇకనైనా అక్కడ సమస్యలు పరిష్కారమవుతాయని మండల ప్రజానికం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రేషన్ వాహనాల రద్దుపై డీలర్లు హర్షం



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు : సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బీవీ చిత్రపటాలకు పాలాభిషేకం రేషన్ ( యండియు ) వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల ఎమ్మిగనూరు రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మినూరు పట్టణంలోని డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, స్థానిక ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రేషన్ డీలర్ల వ్యవస్థను నాశనం చేసి కేవలం స్టాక్ పాయింట్గా పెట్టిందని, డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతో పాటు అనేక సమస్యలు తెచ్చి పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ వాహనాలను రద్దు చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల వ్యవసపై సీఎం చంద్రబాబు నమ్మకం ఉంచారని ధన్యవాదాలు తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల వద్దే బియ్యం పంపిణీ ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికి కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలు పై కళాజాత



ఆలూరు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆర్డిప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు బుధవారం జానపద కళాజాత కార్యక్రమం ఆలూరు బస్టాండ్ మరియు కురగాయల మార్కెట్ లో నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ ఏల వస్తుంది ఏల రాదు , హెచ్ఐవి / ఎయిడ్స్ యాక్ట్ 2017 గూర్చి అవగాహన జరిగింది. ముందుగా హెచ్ఐవి నాలుగు పద్ధతుల ద్వారా వస్తుంది. అసురక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా ,కలుషితమైన రక్తం ,సూదుల ద్వారా మరియు హెచ్ఐవి సోకిన గర్భవతి అయిన తల్లి నుంచి బిడ్డకు సోకుతుందన్నారు. అలాగే హెచ్ఐవి ఎలా రాదు అంటే దోమ కాటు వలన, ఉమ్మడి మరుగుదొడ్లు వాడటం వలన, ఒకరి బట్టలు ఒకరు వేసుకోవడం వలన, ముద్దు పెట్టడం వలన హెచ్ఐవి రాదు అని మంజుల తెలిపారు. ఆర్డిప్ ప్రాజెక్ట్ మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తుని వివక్ష చూపరాదని అలాగే హెచ్ఐవి ఉంది అని ఎవరిని హేళన చేయరాదు అని తెలిపారు. ఇలా చేసిన వారు శిక్ష అర్హులు అవుతారు. పదివేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధిస్తారు శిక్ష కూడా పడే అవకాశాలు ఉంటాయి. హెచ్ఐవి ఎయిడ్స్ గురించి పూర్తి సమాచారం తెలుసుకోవాలి అనుకున్న వారు 1097 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల కళాజాత బృందాము మరియు ఆర్డిప్ సిబ్బంది పాల్గొన్నారు.


# గృహనిర్మాణలను పూర్తి చేయండి :- పిడి చిరంజీవి



తుగ్గలి :- జగనన్న కాలనీలలో అసంపూర్తిగా ఉన్న గృహనిర్మాణలను పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పిడి చిరంజీవి తెలిపారు. బుధవారం మండలకేంద్రమైన తుగ్గలి లోని ఎంపీడీఓ కార్యాలయంలొ హౌసింగ్ ఇంచార్జ్ డిఈ విజయ్ కుమార్, ఎంపీడీఓ విశ్వమోహన్ లతో కలిసి మండలానికి చెందిన గృహనిర్మాణ సిబ్బంది తొ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గృహనిర్మాణాలు మధ్యలో నిలిచిపోయిన లబ్ధిదారులను గుర్తించి, గృహనిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేసేవిధంగా వారిని పురమాయించాలని తెలిపారు. గృహనిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.

# ఓపెన్ డ్రింకింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దు

## ఎస్సై మహబూబ్ బాషా



ఆలూరు : కర్నూల్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారు మరియు పత్తికొండ సబ్ డివిజనల్ పోలీస్ అధికారుల ఉత్తర్వుల మేరకు ఆలూరు సిఐ రవి శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ఆలూరు పోలీస్ స్టేషన్ పరిదిలో గత 3 నెలల నుండి సుమారు 150 ఓపెన్ డ్రింకింగ్ కేసులు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర నేరాలు మోటార్ వెహికల్ ఆక్ట్ ప్రకారం విదించడమైనది. మరియు వారిని కోర్ట్ లో హాజరు పరుచగా మేజిస్ట్రేట్ వారి అందరికి భారీగా ఫైన్ విదించడమైనది. కావున బహిరంగ ప్రదేశం లో మద్యం సేవించరాదు మరియు వాహనదారులు తమ వాహనాలను మద్యము సేవించి నడుపరాదని ఎస్సై మహబూబ్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురర్, : చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో చెరువుల పునరుద్ధరణ, నవీకరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న చెరువులు బలోపేతానికి చర్యలు చేపట్టడం జరుగుతోందని, ఇందులో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన 411 చెరువులు, అనంతపురం జిల్లాకు సంబంధించి 96 చెరువులను పూర్వస్థితికి తీసుకురావడంలో భాగంగా ఈ ప్రక్రియ చేపట్టడం జరుగుతోందని, ఇందుకు జిల్లాలో చెరువులను గుర్తించి తగిన ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీకి పంపించాలన్నారు. ఇప్పటికే 29 చెరువులను గుర్తించడం జరగగా, మిగిలిన చెరువులను కూడా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పండమేరు పైభాగాన, మరవవంక, నడిమివంక పైభాగాన ఉన్న చెరువులను కూడా ఇందులో ఎంపిక చేసి ఆయా చెరువులను కూడా బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీం బాషా, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, మైనర్ ఇరిగేషన్ ఈఈ రాము, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ అధికారి స్వరూప్ కళ్యాణ్, కేంద్రీయ జల సంఘం ఏడి సిహెచ్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## తాలూకా మిని మహానాడు తెలుగు తమ్ముళ్ల కార్యకర్తల సభ

ఆలూరు : ఆలూరు తాలూకా ముద్దుబిడ్డ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆలూరు తాలూకా ప్రజల అభిమాన నాయకులు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ ఆధ్వర్యంలో ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఆలూరు తాలూకా మిని మహానాడు కార్యక్రమం విజయవంతం. ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్క రెడ్డి, కర్నూలు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజు హాజరయ్యారు. నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ ఎన్టీ రామారావుకు నివాళులు అర్పించారు. ఎంపీ బస్తి పాటి నాగరాజు , ఇన్చార్జి వీరభద్ర గౌడ్ జ్యోతి ప్రజ్వాలన చేశారు. జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కు దేగుల హాల్ సర్పంచ్ నీలకంఠ శాలువాలతో, గజమాలతో సన్మానించారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా తెలుగు యువత అధికార ప్రతినిధి సురేంద్ర నాయుడు వడదెబ్బ తగిలి ఆకస్మిక మరణం పొందారు. సురేంద్ర నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి కొద్దిసేపు సంతాపం ప్రకటించారు. సురేంద్ర కుటుంబానికి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి ఆర్థిక సహాయం తో పాటు అన్ని రకాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఎల్లప్పుడూ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక వంటి వారని తెలిపారు. నియోజకవర్గ ప్రజా సమస్యలను జిల్లా స్థాయి మహానాడుకు తీసుకురావాలని, జిల్లా స్థాయి నుండి జిల్లాస్థాయి మహానాడు ప్రజా సమస్యలను రాష్ట్రస్థాయి మహానాడు కార్యక్రమంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నార లోకేష్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబు కు వివరిస్తామని ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ తెలిపారు. కార్యక్రమానికి అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈకార్యక్రమంలోముఖ్యమంత్రి సహాయనిది నుండి వచ్చిన. రూ 4,40,619/- నగదు చెక్కులను ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ మార్గంచూపే జాబ్ మేళా క్యాలెండర్ ను కూడా విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఆలూరు యూత్ ఐకాన్ యువనేత గిరిమల్లేశ్ గౌడ్ నియోజకవర్గ ఆరు మండలాల కన్వీనర్లు, క్లస్టర్,బూత్,యూనిట్ ఇంచార్జీలు,సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, జడ్పిటిసి, ఎంపీపీ లు,వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా మరియు తాలూకా స్థాయి వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు సీనియర్, నాయకులు,కార్యకర్తలు ఐ టి డి పి, టి ఎన్ ఎస్ యూసి, శోషల్ మీడియా,మహిళా సంఘాలు అలాగే అనుబంధ సంఘాల పసుపు సైనికులు, కార్యకర్తలు లక్ష్మిస్వామి, లోకేష్, నరసింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

## మద్దికెర పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు : : మద్దికెర పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, నేర నియంత్రణ కు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , పత్తికొండ రూరల్ సిఐ పులిశేఖర్, మద్దికెర ఎస్సై విజయ కుమార్ నాయక్ ఉన్నారు.

## సైనికుల త్యాగాలను గుర్తించుకుంటూ తీవ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

- లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్.



కర్నూలు సిటీ : : నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో యాంటీ టెర్రరిజం డే ని పురస్కరించుకొని నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో జరిగిన ' తీవ్రవాదం నిర్మూలించడంలో మన వంతు పాత్ర ' అనే అంశంపై జరిగిన వ్యాసరచన మరియు అవగాహన కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా నేషనల్ జనరల్ సెక్రెటరీ ,నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం మే 21 న ఆంటీ టెర్రరిజం డేగా జరుపుకుంటామని, దేశంలో తీవ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈరోజు నిర్దేశించబడిందని, ప్రతి పౌరుడు శాంతి, ఏకత్వం, జాతీయత భావాలతో దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. మతపరమైన, ప్రాంతీయ భావాలకు అతీతంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే దిశగా అందరం కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్ సభ్యులు ,లక్ష్మీ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు లయన్ రాయపాటి నాగలక్ష్మి ,యువతీ యువకులు పాల్గొన్నారు. తీవ్రవాదానికి వ్యతిరేకంగా మనమందరం శాంతి కోసం కృషి చేయాలని యువతి యువకులచే ప్రతిజ్ఞ చేయించారు.

# కురువలకు టిడిపి మండల కన్వీనర్ పదవులు కేటాయించాలి.

మదాసి మదారి కురువ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్.





ఆలూరు : ఆలూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాల మదాసి మదారి కురువ సంఘం నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల కమిటీలను మండల కన్వీనర్ పదవులను టిడిపి పార్టీ నియామకాలకు కసరత్తు మొదలుపెట్టిందని సమాచారం అందులో భాగంగా ఆలూరు నియోజకవర్గంలో అత్యధిక కురువ ఓటర్ జనాభా కలిగిన మండలాలు ఆలూరు, హలహర్వి, హొలగుంద, ఆస్పరి ఈ మండలాలలో మా కురువ సామాజిక వర్గం అత్యధిక ఓటర్ లు టిడిపి పార్టీలో ఉన్నారు పార్టీకి అండగా ఉన్నారని ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తూ ఎలాంటి పదవులు నోచుకోక అలాగే పార్టీకి సేవ చేస్తూ ఉన్నారని కావున వారిని ఇన్చార్జి వీరభద్ర గౌడ్ గుర్తించి పైన సూచించిన మండలాలలో మాకు మూడు మండలాల టిడిపి కన్వీనర్ పదవులు కేటాయించ్చి మాకు పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఇప్పటికే వైయస్సార్ పార్టీ ప్రస్తుతం ఆలూరు మండల కన్వీనర్ గా జిల్లా ఉపాధ్యక్షులుగా, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మా కురువ సామాజిక వర్గం వారిని నియమించింది అలాగే హొలగుంద మండలాల జడ్పిటిసిలు మరియు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవి కూడా మా కురువ సామాజిక వర్గానికి కేటాయించిందని ఇప్పటికే వైయస్సార్ పార్టీ నాయకులు కురువలకు వైయస్సార్ పార్టీలోనే తగిన గుర్తింపు సముచిత స్థానం కల్పిస్తుందని టిడిపి వారు కురువలకు అన్యాయం చేస్తున్నారని వైయస్సార్ పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని వీరి విమర్శనలకు తావు లేకుండా కచ్చితంగా టిడిపిలో కురువలకు సముచిత స్థానం కల్పించి మూడు మండలాల కన్వీనర్ పదవులు కచ్చితంగా కేటాయించాలని కోరారు కురువ సామాజిక వర్గానికి కన్వీనర్ పదవులు కేటాయించాలని కోరారు టిడిపి అధిష్టానం మరియు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ మాకు న్యాయం చేస్తారని అపారమైన నమ్మకం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రంగన్న, కన్వీనర్ కౌడికే రాజు, సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లయ్య, బజారప్ప, శేషప్ప, సుధాకర్, సర్దార్,హనుమప్ప, చంద్ర, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

సభ్యులు లేవనెత్తిన సమస్యలను

ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు దృష్టికి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, ఉమ్మడి అనంత జిల్లాలలో సమస్యలను జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయా శాఖల అధికారులకు లికిత పూర్వకంగా అందజేయాలని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ లో పలు మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సమస్యల పరిష్కరించిన తర్వాత సభ్యులకు తగిన సమాచారం అందించాలనన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జడ్పీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా సర్వజన ఆస్పత్రిలో రాత్రిపూట కూడా తనిఖీలు చేయాలని, రాత్రిపూట డ్యూటీ వేసిన వారు ఎమర్జెన్సీలో ఉన్నారా లేదా అనేది తనిఖీలు చేయాలని ఆసుపత్రిని మరింత బలోపేతం చేయాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ని ఆదేశించారు. పలు పీహెచ్సీలలో ఆయా పడకలకు సరిపడాకంటే ఎక్కువమంది వస్తున్నారని, డ్రగ్స్ బడ్జెట్ కోసం స్పెషల్ సెక్రటరీకి లేఖ రాశామని, పీహెచ్సిలలో ఖాళీల గురించి ప్రతిపాదనలు పంపించామని, రాబోయే రోజుల్లో సేవలను మరింత మెరుగు పరుస్తామన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తాము పర్యటించామని, వజ్రకరూరు పిహెచ్సిలో డాక్టర్లు ఉన్నారా లేదా అనేది చూడాలని, లేకపోతే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిసిహెచ్ఎస్ ని ఆదేశించారు. శెట్టూరు పిహెచ్సిని తనిఖీ చేసి డాక్టర్లు ఎందుకు అందుబాటులో ఉండడం లేదో రెండు వారాలలోపు నివేదిక అందించాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గర్భవతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉందని, సీఎం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకున్నారని, జిల్లా పర్యటనలో రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా ఈ విషయమై ప్రజా ప్రతినిధులు తీసుకురావడం జరిగిందని, కేంద్రం క్షుణ్ణంగా పరిశీలించి మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ఆసుపత్రులకు హెచ్డిఎస్ నిధులు ఇచ్చామన్నారు. గ్రూప్ 4 ఉద్యోగుల నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ఆసుపత్రులలో నర్సులు, టెక్నీషియన్లు నియామకానికి నోటిఫికేషన్ జారీచేశామన్నారు. రెండు వారాల్లో వీటిని పూర్తి చేస్తామన్నారు. పిహెచ్సి, సిహెచ్సి తనిఖీలకు సంబంధించిన ప్రొఫార్మాను తయారు చేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లోని పిహెచ్సి, సిహెచ్సిలను వికేంద్రీకరణ చేశామని,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారానికి ఒక పిహెచ్సి, సిహెచ్సిలను తనిఖీ చేసేలా చూడాలన్నారు. వారిచ్చే నివేదికల ఆధారంగా జిల్లా యూనిట్ గా డి ఎం హెచ్ ఓ చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్న గైనకాలజిస్ట్ లు, చిన్నపిల్లల స్పెషలిస్టులు ఎవరైనా ఉంటే తెలియజేయాలని, వాకిన్ ఇంటర్వ్యూలు చేసి వారిని నియమిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేయకపోయినా డబ్బులు తీసుకోవడంపై ఏపిడిలను నియమించి తప్పులు జరిగితే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని డ్వామా పిడి ని ఆదేశించారు. త్వరలో రెవెన్యూ ప్రమోషన్లు జరుగుతాయని, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లకు కూడా ప్రమోషన్లు ఇస్తామని, ఆయాచోట్ల ఖాళీల సమస్య పరిష్కరిస్తామన్నారు. చుక్కల భూములకు సంబంధించి ప్రతి శు క్రవారం జాబితాపై సమావేశం పెట్టి దరఖాస్తులను పరిష్కారం చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి వివరాలను తెలియజేయాలని, అట్టి వారి భూములను చుక్కలభూమినుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చుక్కల భూములు సాగు చేసుకుంటున్న వారి అడంగల్ చూపించి బ్యాంకులు రుణాలు ఇవ్వాలని అధికారులు బ్యాంకులకు చెప్పాలని, ఈ విషయమై బ్యాంకులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు కూడా జారీ చేస్తామన్నారు. చెరువుల కింద ,లోతట్టు ప్రాంతాల్లో, కాలువలు, వంకలలో అక్రమంగా ఇల్లు కట్టుకుని ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై వారికి నోటీసులు కూడా ఇది వరకే జారీ చేశామని, నీళ్లు రాకమునుపే లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని మరొకమారు విజ్ఞప్తి చేశారు. కొత్తగా వచ్చిన ఆయా మండలాల ఏఈలకు ప్రోటోకాల్ గురించి వివరించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం సర్వజన ఆస్పత్రిలో రోజుకు 2 వేలు వరకు తక్కువ కాకుండా ఓపిలు చూడడం జరుగుతోందని, తాము హాస్పిటల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని, గత నాలుగైదు నెలల నుంచి ఆస్పత్రి గాడిలో పడిందన్నారు. జిజిహెచ్ కు వచ్చిన ప్రతి రోగికి తగిన చికిత్స అందించి పంపిస్తున్నారన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ శెట్టూరు పీహెచ్సీలో డాక్టర్లు లేక ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, పేదవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డాక్టర్లను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. గత ఐదు ఏళ్లలో ఎలాంటి రోడ్లు వేయలేదన్నారు. 50 ఏళ్ల నుంచి జిల్లాకు, కళ్యాణదుర్గంలో హాస్పిటల్ ద్వారా సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కి సంబంధించిన సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి తాను రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విన్నవించుకున్నామని, ఈ విషయమై 2024 లో ఆగస్టులో కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశామని, ఆయన తిరిగి సమాధానం కూడా ఇచ్చారన్నారు. ఆర్డిటిని అందరం కలిసికట్టుగా కాపాడుకుందామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ చుక్కల భూముల విషయమై అత్యవసరమైన, స్పష్టమైన కేసులకు సంబంధించి రైతుల వివరాలు అందించాలని, దరఖాస్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెప్పించుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నార్పల జడ్పిటిసి మరియు జెడ్పి డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని పిహెచ్సిలో స్కానింగ్ మిషన్ నిరుపయోగంగా ఉందని, స్కానింగ్ మిషన్ ఆపరేటర్ ను ఏర్పాటు చేయాలని, గర్భవతులకు స్కానింగ్ చేయించేలా చూడాలని, 55 వేల జనాభా ఉన్న మండలంలో ఆసుపత్రిని 30 పడకలకి పెంచాలని,24 గంటల పాటు డ్యూటీ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, నగరంలోని జిజిహెచ్ లో శుభ్రత పాటించేలా చూడాలని, జెడ్పీ షాపులు నిరుపయోగంగా ఉన్నాయని, జడ్పీలో సభ్యులకు కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాలు నిరుపయోగంగా ఉందని వాటినిఅవసరమైన మరమ్మతులు చేయించి సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వజ్రకరూరు ఎంపీపీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రి కట్టించామని, డాక్టర్లను, నర్సులను ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో నిర్వహించే సమావేశాలకు విద్యుత్ ఏఈ రావడం లేదన్నారు. శెట్టూరు జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని పీహెచ్సీలో తగిన సిబ్బంది లేరన్నారు. ఆత్మకూరు జెడ్పిటిసి మాట్లాడుతూ పిహెచ్సిలో స్వీపర్ లేరని, రోగులకు మందులు అందడం లేదని, సమస్యలు పరిష్కరించాలని అంబులెన్సును పనిచేసేలా చూడాలన్నారు. జడ్పిటిసి మాట్లాడుతూ పశువుల షెడ్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే చెప్పాలని అధికారి నిర్లక్ష్యమైన సమాధానం చెప్పారన్నారు. అనంతపురం రూరల్ జెడ్పిటిసి మాట్లాడుతూ ఉపాధి పనులలో అవకతవకలు చేస్తున్నారని, కక్కలపల్లి, చియ్యేడు, కామారుపల్లి, తదితర గ్రామాల్లో పలువురు టెక్నికల్ అసిస్టెంట్లు 20 మంది కూలీలు పనులకు వచ్చినా 60 మంది వచ్చినట్లు రాస్తున్నారన్నారు. నల్లమడ జడ్పిటిసి మాట్లాడుతూ 2014 నుంచి చుక్కల భూముల దరఖాస్తుల పెండింగ్ ఉన్నాయని,వాటిని తొలగించాలన్నారు. రొళ్ల జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ల కోసం దరఖాస్తు చేశారని, సీనియారిటీ లేకుండా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ట్రాన్స్ఫార్మర్లు ఇస్తున్నారని, సీనియార్టీ ప్రకారం ట్రాన్స్ఫార్మర్లు ఇచ్చేలా చూడాలన్నారు. కళ్యాణదుర్గం ఎంపిపి మాట్లాడుతూ ఎంపీపీ కార్యాలయానికి తగిన సిబ్బందిని నియమించాలన్నారు. ఇలా పలువురు ఎంపీటీసీ, జడ్పిటిసిలు తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం కాకుండా.... నాణ్యమైన వేరు శనగను... పంపిణీ చేయండి.

-వేరుశనగ విత్తనాల రాయితీపై వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించిన సత్య కుమార్.

-రెండు రోజుల్లోగా పంపిణీ మొదలుపెట్టాలని కలెక్టర్ , డిఏఓలను ఆదేశించిన మంత్రి.

-రైతులకు సబ్సిడీతో నాణ్యమైన వేరుశనగ పంపిణీ చేసేలా చర్యలు.

-రైతులను అసౌకర్యాలకు గురి చేయకండి.

-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



ధర్మవరం రూరల్ : ఖరీఫ్ సాగు కోసం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తన కాయలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం చర్చించారు. వేరుశనగ మరియు కంది సబ్సిడీ, సరఫరాలో ఏర్పడే సమస్యలపై అచ్చెన్నాయుడుని వ్యక్తిగతంగా కలిసి ఈ సమస్యను వివరించారు. ఈ సమావేశంలో మంత్రి సమస్యలపై సమగ్రంగా చర్చించగా, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. ఇంకా పెండింగ్లో ఉన్న అంశాలపై అధికారులతో తక్షణమే చర్చించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని సత్యకుమార్ కి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు డిఏఓ తో కూడా మాట్లాడారు. కలెక్టర్ కి మరియు డిఏఓ కు సంబంధిత అంశాలను వివరించి, సబ్సిడీ పంపిణీలో లోపం లేకుండా త్వరితగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగ కాయల కోసం పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చే రైతుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని , నాసిరక విత్తన కాయలు కాకుండా నాణ్యమైన విత్తన కాయలను పంపిణీ చేయాలన్నారు. పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు . రైతుల పక్షాన నిలబడి నాణ్యమైన విత్తన కాయలను అందజేయడానికి కృషి చేస్తున్న మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ కి సత్యసాయి జిల్లా రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు...

# అభివృద్ధి కనిపించలేదా.

ధర్మవరం ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు సత్యకుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారు.

ప్రజల ఆరోగ్యంపై రాజకీయం చేయడం అత్యంత దుర్మార్గం.

ఆసుపత్రిపై అసత్యాలు ప్రజలను అపోహలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారా?

సత్యాన్ని తెలుసుకోకుండా ప్రచారం చేయడం దుర్మార్గం.

మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : ధర్మవరంలో బుధవారం ప్రచురితమైన (సాక్షి )దిన పత్రికలో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని కేంద్రంగా చేసుకొని ప్రచురించిన వార్తా కథనం పూర్తిగా వక్రీకరించబడినదని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలియజేశారు. బుధవారం హరీష్ బాబు ఆసుపత్రిని స్వయంగా సందర్శించి, పత్రికలో పేర్కొన్న అంశాలు ఎంతవరకు వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి అన్న విషయాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్బంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... సాక్షి దిన పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా వక్రీకరించబడి ఉంది. డోర్లు లేవంటూ తప్పుడు విధంగా ప్రజలను తప్పుదారి పట్టించే ఫోటోలను ప్రచురించడం బాధాకరం. ఇది ప్రజల ఆరోగ్యంపై దాడి చేసినట్లే..... ప్రజలను అపోహలోకి నెట్టే అసత్య ప్రచారాన్ని బహిరంగంగా ఖండిస్తున్నాము అని నిజాన్ని తెలుసుకోకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం జరుగుతున్న ఇలాంటి ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించాలి. ఆసుపత్రిని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన ప్రతి ఒక్క అడుగు ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి కోసమే. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రత పట్ల ప్రభుత్వం చూపుతున్న చొరవ పట్ల ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. మీడియా బాధ్యతతో వ్యవహరించాలి. అసత్యాలు కాకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి. ప్రజల ఆరోగ్యం లాంటి సంక్షేమ అంశాలను రాజకీయం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, జూటూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి వివాదం..

# పాక్ హెూంమంత్రి ఇంటికి నిప్పు



ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌ను దెబ్బ కొడుతూ భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాల్లో సింధూ నదీ జలాలతో ముడిపడిన అంశం ఒకటి. భారత్ తీసుకున్న నిర్ణయంతో పాకిస్తాన్ సింధ్ ప్రావిన్స్‌లో నిరసనలు మిన్నంటాయి. నీళ్లు లేకపోవడంతో పాక్ ప్రజలు ఎదురు తిరిగారు. పాక్ హెూంమంత్రి జియా ఉల్ హసన్ ఇంటిని తగలబెట్టారు. ఈ సంఘటన భద్రత, ప్రజల ఆగ్రహాన్ని అదుపు చేయడంలో ప్రభుత్వ సామర్థ్యంపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీటి కటకటతో నిరసనకారులు హెూమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బహిరంగంగా ఏకే 47 గన్నుతో గాల్లోకి కాల్పులు జరుపుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### పాకిస్తాన్‌లో నీటి సంక్షోభం

సింధు నది నుండి నీటిని మళ్లించి,పంజాబ్‌కు నీటి సరఫరాను పెంచేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం కాలువను నిర్మించాలని యోచిస్తోంది. కానీ సింధ్‌లోని స్థానికులు ప్రభుత్వ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయం వల్ల తమ వ్యవసాయ భూములకు,తాగునీటికి ముప్పు వాటిల్లుతుందని,ఇప్పటికే నీటి కొరతను ఎదుర్కొంటున్నామని ఈ ప్రాజెక్ట్ పరిస్థితిని మరింత దిగజార్చుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


### కార్పొరేట్ వ్యవసాయం కోసం వారసత్వ భూములను బలవంతంగా సేకరించడం

లాభం కోసం పాకిస్తాన్ సైన్యం సైతం వ్యవసాయంలో భాగస్వామ్యం కావడం.. వంటి అంశాలపై పాక్ ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. తాజాగా, ప్రభుత్వ తీరును నిరసిస్తూ స్థానికులు జాతీయ రహదారిని దిగ్బంధించడానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నంతో అక్కడ నిరసనలు మిన్నంటాయి. పోలీసులు భారీ ఎత్తున మోహరించి ఆందోళనకు దారితీసింది. ఇది ఘర్షణలకు దారితీసింది. ఈ హింసాత్మక ఘటనలో ఇద్దరు పౌరులు మరణించారు.పోలీసు అధికారులతో సహా అనేక మంది గాయపడ్డారు. నిరసనకారులు మోరోలోని హెూంమంత్రి ఇంటిపై కూడా దాడి చేసి తగలబెట్టారు. పోలీసు చర్యకు ఆదేశించినందుకు స్థానికులు మంత్రిపై మండిపడుతున్నారు. నీటి కొరత కారణంగా సింధ్ విధ్వంసానికి దారితీసే విధానాలకు ఆయన మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. నిరసనకారులు ఆసుపత్రిలో గాయపడిన పోలీసు అధికారులపై దాడి చేయడంతో మరింత ఉద్రిక్తతకు దారి తీసింది. నిరసనకారులు యూరియా ఇతర ఎరువులతో వెళ్తున్న ట్రక్కులను దోచుకుని ఆపై వాటిని తగలబెట్టారు.

### స్పందించిన పాక్ ప్రభుత్వం

ఈ ఆందోళనపై పాక్ ప్రభుత్వం స్పందించింది. సింధ్‌లో భద్రతను బలోపేతం చేసే దిశగా పారామిలిటరీ దళాలను మోహరించారు. దాడులలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

### పహల్గాం ఉగ్రదాడితో




పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి అనంతరం సింధూ జలాల ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు తొమ్మిదేళ్లపాటు విస్తతస్థాయి చర్చల తర్వాత 1960 సెప్టెంబర్ 19వ తేదీన నాటి భారత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు ఈ చరిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేశారు.ఈ డీల్ ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్ కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్తాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది.దీంతో పాక్‌లో నీటి సమస్య ఉత్పన్నమవుతున్నాయి.

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జూన్ నెల 21 తేదీన లేపాక్షి విద్యాలయమునందు

జిల్లా స్థాయిలో నిర్వహించే యోగా దినోత్సవం

వేడుకలు విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



లేపాక్షి : జూన్ నెల 21 తేదీన లేపాక్షి విద్యాలయమునందు జిల్లా స్థాయిలో నిర్వహించే యోగా దినోత్సవం వేడుకలు విజయవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం లేపాక్షి మండలంలోని ప్రధాన కేంద్రంలోజూన్ నెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించుటకు లేపాక్షి స్థలాల పరిశీలించారు.నంది విగ్రహం, జటా వాయువు, లేపాక్షి గుడి ముందు స్థలాలు, ఆర్టీసీ బస్టాండ్, లేపాక్షి విద్యాలయం పరిశీలించారు. అనంతరం లేపాక్షి విద్యాలయం నందు జూన్ 21వ తేదీన ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి స్థలాన్ని ఎంపిక చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ యోగా మంత్" ఈరోజు నుంచి మొదలైందన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగాంధ్ర-2025 థీమ్ తో నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని యోగాపై నెల రోజుల పాటు రాష్ట్ర నలుమూలలా అవగాహన కూడా కార్యక్రమాలు, యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశంతో ఈ నెలరోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీల్ను నిర్వహించడం ద్వారా చిట్ట చివరి వ్యక్తి వరకు యోగా చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు మండల, వార్డులలో జరిగే యోగా కార్యక్రమాలకు అసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. రేపటినుండి లేపాక్షి విద్యాలయం నందు యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి సంబంధిత ఎమ్మార్వో, కళాశాల ప్రిన్సిపల్, ఎంపీడీవో ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అంతకుమునుపు ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేశారు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని హెచ్చరించారు, మందులు ఇచ్చే గది, బాత్రూంలో, ల్యాబ్ టెక్నీషియన్ రూమ్ పరిశీలించారు, ఓపి శాతం పెంచాలని, డాక్టర్ కి సూచించారు, కాన్పులు గది పరిశీలించారు, వైద్య సిబ్బంది అంతా లేపాక్షి కోటర్స్ ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, ఎమ్మార్వో సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్యాలు... సత్యాలు కావు... ఆసుపత్రులపై సత్తన్న మార్క్...!!

-జగన్ రెడ్డి... రాయలసీమ ప్రాంతాన్ని విస్మరించారు...

ఏ ఒక్క ఆసుపత్రి.... అభివృద్ధి నోచుకోలేదు?

-ఆరోగ్యశాఖ శాఖ పై "సత్యన్న" మార్కు....

-దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంలో

ఉన్న ఆసుపత్రుల దశను మార్చిన వైనం.

-పదవి చేపట్టిన ఏడాదికే ఆసుపత్రుల అభివృద్ధి.

-అభివృద్ధిని చూసి ఓర్వలేక ఒక దినపత్రిక

( 'సాక్షి') లో తప్పుడు రాతలు.




ధర్మవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పదవి చేపట్టి ఏడాదికే సత్య కుమార్ యాదవ్ ఆరోగ్యశాఖలో తనదైన మార్కును చూపిస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలు పరిష్కరించి అధునాతన వైద్య సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక విషయంలో, ఆరోగ్య విషయంలో ఎంతో వెనుకంజులో ఉంది. వైసిపి హయాంలో దివాలా తీసిన రాష్ట్రం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైన రాష్ట్రం యొక్క పునర్నిర్మాణం జరుగుతోంది. రాయలసీమ ప్రాంతానికి చెందిన జగన్మోహన్ రెడ్డి తన హయాంలో రాయలసీమ ప్రాంతాన్నే విస్మరించారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో రాయలసీమ ప్రాంతంలోని ఏ ఒక్క ఆసుపత్రి అభివృద్ధి కూడా జరగలేదు. పులివెందుల పక్కనే ఉన్న అనంతపురం జిల్లా, ధర్మవరం గురించి అయితే అసలు పట్టించుకోలేదు. కరువు ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా సహజ వనరులను దోచుకొని మరింత కరువు పరిస్థితులను సృష్టించారు. ఇదే కరువు ప్రాంతం నుండి వచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. మంత్రి సొంత నియోజకవర్గమైన ధర్మవరం పట్టణంలో రూ.30 కోట్లతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం కోసం నిధులు తీసుకొచ్చారు, దీనికి సంబంధించిన భూమి పూజ కూడా చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు ఉండాలనే ఉద్దేశంతో ఇప్పటివరకు ఆసుపత్రిలో 100 పడకలు మాత్రమే ఉండగా , మంత్రి 150 పడకల ఆసుపత్రిగా రూపుదిద్దారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 10 పడకల డయాలసిస్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేసిన ఘనత సత్య కుమార్ యాదవ్ కే దక్కుతుంది. గతంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే గత 5 సంవత్సరాల కాలంలో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి సంగతి అటుంచితే కనీసం వాటి రిపేర్లు కూడా చేయించలేదు. సత్య కుమార్ పదవి చేపట్టిన వెంటనే ఆసుపత్రి దుస్థితి చూసి వాటి రిపేర్ల కోసం వెంటనే రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఎంతో అధ్వానంగా ఉన్న రోడ్డును కూడా వెంటనే రిపేరు చేయించారు. మంత్రి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ధర్మవరం ప్రజలు సత్య కుమార్ తమకు ఎమ్మెల్యేగా రావడం తాము చేసుకున్న అదృష్టమని ఆనందంగా ఉన్నారు. అయితే దశాబ్దాలుగా కానరాని అభివృద్ధి కేవలం ఏడాదిలోనే కళ్లకు కనిపిస్తున్నప్పటికీ , కేవలం బురద చల్లాలనే ఉద్దేశంతోనే ఒక దినపత్రిక ('సాక్షి') పత్రికలో అసత్య కథనాలు రాస్తున్నారు. సత్య కుమార్ అంటే ఏమిటో..... ఆయన చేస్తున్న అభివృద్ధి పనులు అంటే ఏమిటో..... ధర్మవరం ప్రజలకు అడిగితే వారే చెబుతారు, ఇలా ఆయన గురించి ఎన్ని తప్పుడు కథనాలు రాసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కేవలం ఏడాదికే ఇన్ని అభివృద్ధి పనులు చేస్తున్న సత్య కుమార్ ఇంకా మిగిలిన 4 సంవత్సరాల్లో అభివృద్ధి ఎంతగా చేస్తారో ఊహించుకోవచ్చు. తమ నియోజకవర్గానికి ఎప్పటికీ సత్యకుమార్ యాదవే ఎమ్మెల్యే గా ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

# పసుపుమయంగా మారిన పుట్టపర్తి

అట్టహాసంగా కొనసాగిన పుట్టపర్తి

నియోజకవర్గ టీడీపీ మినీ మహానాడు

పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధే నా అజెండా

నియోజకవర్గంలో 193 చెరువులు నింపి పుట్టపర్తిని

హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం.

ఈ ఐదేళ్ల లో ప్రజలకు శాశ్వత శుద్ధ త్రాగునీరు అందిస్తా.

పుట్టపర్తికి జూనియర్ కాలేజ్ తీసుకొస్తాం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

టిడిపి కార్యకర్తలు టీడీపీకి కొండంత బలం

టిడిపికార్యకర్తల త్యాగ ఫలితమే పల్లె కుటుంబానికి

30 ఏళ్లుగా సేవ చేసే భాగ్యం .

ఏ కష్టం వచ్చినా మా కుటుంబ సభ్యుడిలా

భావించి ఆదుకొనే బాధ్యత తీసుకుంటా.

చివరి శ్వాస ఉన్నంత వరకు

ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోలేనిది.

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

నియోజవర్గ అభివృద్దే ధ్యేయంగా పుట్టపర్తి మినీ

మహానాడులో టిడిపి పలు తీర్మానాలు



పుట్టపర్తి : పుట్టపర్తిలో కొనసాగిన నియోజవర్గ టీడీపీ మిని మహానాడు పసుపుమయంగా సాగింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే ఆ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దిశగా పాలన సాగిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,టిడిపి ఇన్ ఛార్జ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు టీడీపీ కార్యకర్తలకు కొండంత పార్టీ బలం ,వారికి పూర్తి భరోసా,నమ్మకాన్ని కలిగించే కార్యక్రమం అన్నారు. పుట్టపర్తి లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పుట్టపర్తి నియోజకవర్గ మినీ మహానాడు లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. పుట్టపర్తి మినీ మహానాడు ఎంతో అట్టహాసంగా అంగరంగ వైభవంగా సాగింది. తొలుత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా. ఆవిష్కరించి. జ్యోతి ప్రజ్వలన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్దే నా అజెండా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలోని 193 చెరువులు రెండు రిజర్వాయర్లకు కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి పుట్టపర్తి ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజవర్గ ప్రజలకు శాశ్వత శుద్ధ త్రాగునీరు ఏర్పాటుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకురావడానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారితో ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిపారు. పరిశ్రమలు వస్తే ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాల తో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని అందుకు తాను కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. సమాజానికి ఎన్టీఆర్ సంక్షేమాన్ని అందిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర అభివృద్ధి కి రూపం ఇచ్చారని ఎన్టీఆర్ చంద్రబాబులు అభివృద్ధికి సంక్షేమానికి దిక్సూచిలు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ వారసత్వం ఆయన దీవెనలతో మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారి బాగోగులు చూస్తున్నారని పేర్కొన్నారు. ఏపీకి చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ అన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తర్వాత దేశంలో అంతటి చరిష్మా పేరు ప్రఖ్యాతలు సాధించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మచ్చలేని వ్యక్తిగా పాలన సాగిస్తున్నారని అన్నారు. అదరని బెదరని గుండె మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతం అన్నారు. దేశంలోనే కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్ అని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఐదేళ్లపాటు ఇబ్బందులకు గురి చేశాడని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో నాతో సహా నియోజకవర్గంలో చాలామంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసారని మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో పుట్టపర్తి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అన్నదాతలకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజలు పల్లె కుటుంబంపై పెంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోమని అన్నారు.మీరు నాపై చూపిన అభిమానం మరువలేనిదని దానికి నిదర్శనమే గత 30 సంవత్సరాలుగా మా కుటుంబానికి మీరు చూపించిన ప్రేమఆప్యాయతలు ఆధార అభిమానులకు నిదర్శనమే ఎన్నికల్లో మా కోడలు పల్లె సిందూర ను గెలిపించి మా కుటుంబంపై మరింత బాధ్యతలు పెంచారని అన్నారు. మా కుటుంబం నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం ముందుండి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో బాధ్యతగా పనిచేసి నియోజకవర్గాన్ని ఏపీలో అగ్రగామిగా నిలబెట్టేలా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పనిచేస్తారని నమ్మకం ఉందని తెలిపారు. టీడీపీ అంటే అభివృద్ధి. సంక్షేమానికి పెట్టిన కోటాని పార్టీ నేతలు, కార్యకర్తలు అదే స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్. సంక్షేమాన్ని అందిస్తే.. సీఎం చంద్రబాబు అభివృద్ధిని రాష్ట్రానికి అందించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కోటికి పైగా సభ్యత్వాలతో టీడీపీ పటిష్టంగా ఉందని, పుట్టపర్తి నియోజకవర్గంలో 60 వేల మందికి పైగా సభ్యత్వం తీసుకున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు వెలకట్టలే నిదన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల బలం ఒక్క టీడీపీకే సొంతం అన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండదండలు అందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి సంక్షేమాన్ని నిరంతరం కొనసాగించేందుకు. కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ ,టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చూస్తే.. జగన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని దోచేయాలని చూస్తారని గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రప్రదేశ్గా మార్చిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని ప్రజలకు నిరంతరం. సేవలందించేందుకు ప్రభుత్వం వినూత్న రీతిలో మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు.అనంతరం మినీ మహానాడులో పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై తీర్మానం చేశారు. నియోజకవర్గంలో 193 చెరువులు నింపి హార్టికల్చర్ హబ్ గా మార్చడమే కాకుండా భూ సేకరణ చేసి ముప్పు ప్రాంత రైతులకు పరిహారం అందిస్తాం పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం పుట్టపర్తి లో జూనియర్ కళాశాల ఏర్పాటు దిశగా అడుగులు వేస్తాం బుక్కపట్నంలో డిగ్రీ కళాశాల అభివృద్ధి చేస్తాం నియోజకవర్గంలో పాలిటెక్నికల్ కాలేజీ తీసుకొస్తా బుక్కపట్నం చెరువు కింద ముంపు ప్రాంతాలకు చెందిన కొత్తచెరువు ,పుట్టపర్తి ,బుక్కపట్నం మండల రైతులకు పరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకుంటాం నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సురక్షితమైన త్రాగునీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఆరు మండలాల. కన్వీనర్లు రామాంజినేయులు ,జయచంద్ర గోపాల్ రెడ్డి, శంకర్ , విజయకుమార్,వలిపి శ్రీనివాసులు , రామకృష్ణ , మల్లి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పిట్ట ఓబుల్ రెడ్డి ,శాలెక్క గారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ నాయక్,మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డి,జోనల్ ఫైవ్ ఇంచార్జ్ ఎల్ఐసి నర్సింలు, ,సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ గంగన్న , బెస్త చలపతి,యువ నాయకులు రామ్ లక్ష్మణ్,జిల్లా పార్టీ నాయకులు ఆరు మండలాల పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, తెలుగు రైతు నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ బూత్ ఇన్చార్జులు ఐ టి డి పీ తెలుగు యువత నాయకులు మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 67 ఫిర్యాదులు

### విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం......



నంద్యాల జిల్లా : నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ . యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 67 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.




# రైతులకు 90% సబ్సిడీతో విత్తన వేరుశనగ కాయల పంపిణీ చేయాలి:

### సీపీఐ డిమాండ్



శింగనమల,**మే 19:** శింగనమల నియోజకవర్గం, మండలవ్యాప్తంగా ముందస్తు వర్షాల కారణంగా రైతులు భూములను దుక్కులు చేసి పంట సాగుకు సిద్ధమవుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వమే రైతులకు తగిన మద్దతు ఇవ్వాలని,90% శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ తక్షణమే ప్రారంభించాలని సీపీఐ శింగనమల మండల సమితి డిమాండ్ చేసింది.సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో,సీపీఐ మండల కార్యదర్శి ఎం.మధు యాదవ్, సహాయ కార్యదర్శి చేనేత మధు ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధు యాదవ్ మాట్లాడుతూ,"సకాలంలో వర్షాలు కురుస్తున్నప్పటికీ, ఇప్పటికీ వ్యవసాయ శాఖ గోదాముల్లో విత్తనాల నిల్వలు సిద్ధంగా లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.ప్రతి ఎకరాకు మూడు బస్తాలు వేరుశనగ విత్తనాలు అందించాలి. గతంలో వర్షాభావం వల్ల నష్టపోయిన రైతులు ఇప్పటికీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలి" అని పేర్కొన్నారు.అంతేకాక, విత్తన శుద్ధి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నారప్ప,వెంకటరెడ్డి,జి.రామకృష్ణ, రామాంజనేయులు,బాలిరెడ్డి, ముత్యాలు,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలకు కృతజ్ఞతలు తెలిపిన వెంకటలక్ష్మిపతి:-

### అనంతను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.!





అనంతపురం,: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన వెంకటలక్ష్మిపతి,రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా తనకు అందించిన బాధ్యతకు కృతజ్ఞతలు తెలిపారు.అవకాశాన్ని పొందిన వెంటనే వెంకటలక్ష్మిపతి,పార్టీకి మరింత సేవ చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. నాయకులతో మాట్లాడిన అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత,ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తూ కక్షపూరిత ధోరణి అవలంబిస్తోంది" అని తీవ్రంగా విమర్శించారు.అలాగే, నాయకులందరూ సమన్వయంతో పని చేస్తూ,కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు,నాయకులు ఏకతాటిపై కృషి చేస్తే,ప్రజలు నిజాన్ని గుర్తించి మళ్లీ వైయస్సార్ సీపీకి భరోసా ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడే మెగా రక్తదాన శిబిరం.. తారక్ చేయూత చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామంజి



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణములో ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు తారక్ చేయుట చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు అంకె రామాంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తుకారాం, ముత్యాలు, రమేష్, నవ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా ఈ మెగా రక్తదాన శిబిరమును నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలదు అని వారు తెలిపారు. ఇప్పటికే తారక్ చేయుట చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఈ మెగా రక్తదాన శిబిరంలో రక్తము ఇచ్చేందుకు అధిక సంఖ్యలో ప్రజలు ముందుకు రావాలని, ఈ శిబిరమును విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీరామ్.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ధర్మవరం ఎక్సైజ్ ప్రొఫెషన్ స్టేషన్ను అనంతపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నవోదయం 2.0 విజయవంతం చేయడం కొరకు విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నాటు సారాయి ను పూర్తిగా తొలగించుటకు అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. దీర్ఘకాలిక కేసులను త్వరితంగా పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

### కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి.

### ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

అనంతపురం, : పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, తిప్పేనాయక్, ఆనంద్, వ్యవసాయ శాఖ జేడి ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 460 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సదరు అర్జీలను నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలన్నారు.ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి వాటిలో పేర్కొన్న సమస్యలపై ఆచారణాత్మకమైన పరిష్కారం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కార్యాలయాలకు విచ్చేసే ప్రజలతో సైతం మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు.






### ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి,సాధారణ బదిలీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ,ఆ ఉత్తర్వులలోని నిబంధనలను అనుసరించి మాత్రమే జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులను బదిలీ చేయాల్సి ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉత్తర్వులలోని నిబంధనలను ఏమాత్రం అతిక్రమించరాదన్నారు.

### కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి.

వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న కాలం చెల్లిన వాహనాలను నిబంధనలను అనుసరించి వేలం వేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఇందుకు సంబంధించి జిల్లా రవాణా కమిషనర్ కు అధికారులు లేఖలు రాస్తే వాటికి అనుగుణంగా మోటార్ వాహన ఇన్స్పెక్టర్లను ఆయా కార్యాలయాలకు పంపుతారన్నారు. వాహనాలు ఉంచిన లొకేషన్ సైతం డి టి సి కి తెలియజేయాలన్నారు. వారు ఆ కార్యాలయంలోని వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై నివేదిక అందిస్తారని సూచించారు. అలాగే కార్యాలయంలోని పనికిరాని ఈ వేస్టేజ్ మరియు ఇతర సామాగ్రిని సైతం నియమ నిబంధనల మేరకు వేలం వేయాలని, అందుకు సంబంధించి వారి శాఖలకు చెందిన ఉన్నతాధికారుల నుంచి అనుమతి పొందాలన్నారు. వేలం వేసిన అనంతరం సంబంధిత రికార్డుల్లో వివరాలను పొందుపరచి ఆ రికార్డుల నుంచి వాటిని తొలగించాలన్నారు. ఈ ప్రక్రియను జూన్ 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్,డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి సోషల్ వెల్ఫేర్ జేడి రాధిక, ,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత సుందరయ్య గారి అడుగుజాడల్లో పయనిద్దాం - సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ పిలుపు




నంద్యాల జిల్లా డోన్ : కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకై వారు పయనించిన అడుగుజాడల్లో పయనిద్దామని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు %ూ.ూ%.చిన్న రహిమాన్ అధ్యక్షత వహించారు.వర్ధంతి కార్యక్రమ ప్రారంభానికి ముందు సీనియర్ నాయకులు కొండయ్య కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, సీపీఎం పార్టీ పట్టణ మండల కమిటీ సభ్యులు శివరాం, భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నీతినిజాయితీ నిరాడంబరతకు ఆయనకు ఎవ్వరూ సాటి లేరు సుందరయ్య తనకు పిల్లలు పుడితే ఎక్కడ స్వార్థం పెరుగుతుందో అనే ఆలోచనతో తను పెళ్లి చేసుకునే సందర్భంలో ఆయన భార్య అంగీకారంతో ఇద్దరూ మాట్లాడుకుని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుని భారతదేశ ప్రజలే మన పిల్లలుగా భావించి సమసమాజ స్థాపన కోసం ప్రజలందరికీ గూడు, కూడు, విద్య వైద్యం ఉపాధి కులం మతం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని భార్యను ఒప్పించిన మహా నాయకుడు చిన్నతనం నుండి దళిత బలహీన వర్గాల ప్రజల సమస్యల పైన నిరంతర పోరాటం చేశాడు. పార్లమెంటుకు సైకిల్ పైన వెళ్లి పార్లమెంటులో ప్రజల సమస్యలను త్రాగునీరు సాగునీరు రైతులకు గిట్టుబాటు ధర ప్రాజెక్టుల నిర్మాణంపై ఆయన చట్టసభల్లో మాట్లాడుతున్నప్పుడు నెహ్రూ ఆయన చెప్పే విషయాలను నోట్ చేసుకుని చట్టసభల్లో మిగతా సభ్యులకు సుందరయ్య చెప్పిన విషయాలను అర్థం చేసుకొని ఆయనలాగా మాట్లాడాలని ఆదర్శంగా చెప్పేవాడు.సుందరయ్య గారు మరణించి 40 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ ఆయన ఆదర్శాలను భారతదేశ కార్మిక, కర్షక, ఉద్యోగ వర్గాలు ఆయన త్యాగాన్ని కొనియాడుతున్నాయి. సుందరయ్య గారు తన చివరి శ్వాస వదిలేవరకు సమ సమాజ నిర్మాణం సోషలిజం అజేయమంటూ పెట్టుబడుదారుల గుండెల్లో దడ పుట్టించిన మహా నేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ యొక్క అధికారాన్ని కాపాడుకోవడం కోసం కులాన్ని మతాన్ని అడ్డం పెట్టుకొని మత విద్వేషాలను రెచ్చగొడుతూ కార్పొరేటర్ శక్తుల సహకారంతో ధనం మదంతో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నది భారత ప్రజల సమస్యలను పక్కనపెట్టి ఓటు రాజకీయాలు చేస్తున్నారు. ఓటు రాజకీయాలు చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి ఇలాంటి రాజకీయ విధానాలు మారాలంటే సుందరయ్య గారు చూపినటువంటి అడుగుజాడల్లో పయనించి సమ సమాజ స్థాపన సోషలిస్టు వ్యవస్థ స్థాపన కోసం కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు,రైతు సంఘం మండల కార్యదర్శి నాగమద్దయ్య,అబ్దుల్లాతిఫ్, రామ్మూర్తి,తారకరామ్ నగర్ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా,మా భాష,నాగ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ప్రజా సమస్యలను పరిష్కరించండి

### పిజిఆర్ఎస్ దరఖాస్తులకు ఖచ్చితమైన పరిష్కారం చూపండి

### పిజిఆర్ఎస్ కు 213 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల,:ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే ఏ విధంగా చేస్తే సమస్య పరిష్కారం అవుతుందో ఆలోచించాలన్నారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల వినతులను సక్రమంగా పరిష్కరించని కారణంగా 49 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వీటన్నింటివి నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. విఐపి దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో వున్న 62 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 43.15 శాతం సేకరించడం జరిగిందని పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 13,724 పెండింగ్ ఉందని, వర్క్ ఫ్రమ్ హోంకు సంబంధించి 2367 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత సర్వేను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మిస్సింగ్ సిటిజన్స్ కు సంబంధించి 712, సిటిజెన్ ఈకేవైసి 2,34,772 మందికి పెండింగ్ లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ వితౌట్ ఆధార్ 7800, హౌసింగ్ ఇమేజ్ జియో కోఆర్డినేట్ కు సంబంధించి 626 పెండింగులో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.





### పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.


1) దొర్నిపాడు మండలం చాకిరాజువేముల గ్రామ కాపురాస్తురాలు రమాదేవి తన భర్త మరణించి సంవత్సరం అవుతుందని... తనకు ఇద్దరు పిల్లలున్నారని ఎలాంటి జీవనాధారం లేని నాకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు. 2) బేతంచెర్ల మండల కేంద్రంలోని కాపురస్తూరాలు పద్మావతమ్మ తనకు సర్వే నంబర్ 527/1%దీ% లో 0.42 సెంట్లు బేతంచెర్ల బైపాస్ రోడ్డు కు తీసుకున్నారని... సంబంధిత పొలంలో బావి మరియు ఒక రూం ఉందనీ పొలానికి మాత్రమే డబ్బులు మంజూరు చేశారు కానీ బావికి రూంకి డబ్బులు మంజూరు చేయలేదని... నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.3) కోవెలకుంట్ల మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ రెహమాన్ తనకు సర్వే నంబర్ 55/%ూ3ూ% లో 1.36 సెంట్ల పట్టా భూమి ఉన్నదనీ... సంబంధిత భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు ఆన్లైన్లో, రెవెన్యూ రికార్డులలో పట్టా భూమిగా ఉందనీ... ఆన్లైన్లో నిషేధిత భూమి నుంచి తొలగించవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 213 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు.. సిపిఎం పార్టీ నాయకులు.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు భాషా, పెద్దన్న, మారుతి, రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ఆదర్శవంతమైన నాయకులలో అగ్రగామి పుచ్చలపల్లి సుందరయ్య అని, రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా వారిని అభిమానించేవారు, రాష్ట్రంలో కమ్యూనిస్టులు ఉద్యమంలోనూ వెలుపలలుగా ఉన్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో సైతం యవ్వనములో ఉన్నత విలువలు పాటించి నెహ్రూ లాంటి వారి అభిమానాన్ని సైతం చురుగున్న మహా వ్యక్తి అని అంతేకాకుండా రాజకీయంగా విభేదించే వారిని సైతం ఆయన గౌరవించే వారిని తెలిపారు. నిబద్ధత కలిగిన అసాధారణ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ, పోరాట విలువల్లో నుంచి సుందరయ్య లాంటి మహనీయులు రాజకీయాల్లో అడుగుపెట్టడం జరిగిందని తెలిపారు. సమాజం కోసం త్యాగం చేయడం, ప్రజల పట్ల నమ్రత, నమ్మకం, పోరాటాల పట్ల నిబద్ధత, మార్క్సిస్ట్ సిద్ధాంతం పట్ల అచంచల విశ్వాసము గల ఆయన వ్యక్తిత్వం రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. నేడు వారు మన ముందు లేకపోయినా వారు నిర్మించిన ఉద్యమం, చూపించిన బాట, నెలకొల్పిన విలువలు సజీవంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, ఆదినారాయణ, వెంకటస్వామి, నారాయణస్వామి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంటిలో చోరీ



సోమందేపల్లి:: మండల కేంద్రమైన సోమందేపల్లి లోని ద్వారక మయి నగర్ లో తాళం వేసిన ఇంటిలో దుండగులు చోరికి పాల్పడిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికంగా నివాసముంటున్న అతీఖ్ కుటుంబ సభ్యులతో కలిసి రెండు రోజుల క్రితం స్వగ్రామమైన బ్రహ్మ పల్లి కు వెళ్ళడం జరిగింది. ఇంటిలో ఎవరూ లేని విషయాన్ని గ్రహించిన దుండగులు తాళాలు పగలు గొట్టి ఇంటిలోకి చొరబడ్డారు. బీరువా లో ఉన్న ఒకటిన్నర తులం విలువైన నాలుగు బంగారు ఉంగరాల తోపాటు వెండి చెవి కమ్మలు, కాలు పట్టీలు, 4 వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వాపోయాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీం సభ్యులు కూడా వచ్చి పరిశీలించారు.

# చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



సోమందేపల్ల : మండల కేంద్రమైన సోమందేపల్లి లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేశారు. నిండూ నూరేళ్ళు ఆయురారోగ్యలతో ఉండాలని పెద్దమ్మ ఆలయం లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజేంద్ర, నాయకులు జి. శ్రీనివాసులుకంబాలప్ప , ఆది నారాయణ రెడ్డి , జితేంద్ర ప్రతాప్ రెడ్డి, ఇమామ్ వలీ, లిపరంధామ శ్రీరాములు, ఈశ్వర్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కొత్త సవాళ్లంటే ఇష్టం..

జైపూర్‌లోని ఒక హెూటల్‌లోని స్పాలో రిసెప్షనిస్టగా వృత్తి జీవితాన్ని ఆరంభించి.. అంచలంచెలుగా ఎదుగుతూ






దేశవ్యాప్తంగా 75 'మేఘావి' వెల్‌నెస్ సెంటర్లను నెలకొల్పిన వాణిజ్యవేత్త మేఘన. వాటిద్వారా సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. చిన్నప్పుడు లైంగిక వేధింపుల బాధితురాలైన మేఘన తాజాగా తన జీవిత కథ ఆధారంగా 'ది రైజ్ ఆఫ్ శక్తి' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ నేపథ్యంలో తన జీవిత, వృత్తి ప్రస్థానాలలో ఎదురైన సవాళ్లను, వాటిని ఎదుర్కొన్న తీరును 'నవ్య'తో పంచుకున్నారు. “మాది రాజస్థాన్‌లోని జైపూర్. మధ్యతరగతి ఉమ్మడి కుటుంబం. బాబాయ్‌లు, పిన్నిలు, అక్కలు, అన్నలతో ఇల్లంతా ఎప్పుడూ కళకళలాడుతూ ఉండేది. మా ఇల్లు చిన్నగానే ఉండేది... కానీ ఇంటి వెనక పెద్ద గార్డెన్ ఉండేది. దాంతో పిల్లలందరం ఎప్పుడు చూసిన చెట్ల మీద ఆడుకుంటూ ఉండేవాళ్లం. చిన్నప్పటి నుంచి నాకు చదువు అంటే చాలా ఇష్టం. అమ్మ, నాన్న కూడా ఆ ఇష్టాన్ని గుర్తించారు. జైపూర్‌లో ఒక ప్రముఖ స్కూల్లో జాయిన్ చేశారు. మా ఇంట్లో అలాంటి ఇంగ్లీషు మీడియం స్కూలుకు వెళ్లిన తొలి అమ్మాయిని నేనే! నా దురదృష్టమేమిటంటే- నాకు ఏడేళ్లు వచ్చేసరికి అమ్మ, నాన్న విడిపోయారు. నాన్నతో పాటు నేను ఉమ్మడి కుటుంబంలో ఉండిపోయాను. 1970, 80 దశకాలలో రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో మహిళలకు అంత స్వేచ్ఛ ఉండేది కాదు. ఇంటి పనంతా అమ్మాయిలే చేయాల్సి వచ్చేది. మా ఇంట్లోని అమ్మాయిల్లో నేనే పెద్ద కాబట్టి వంటపని బాధ్యత నామీద పడింది. 13 ఏళ్ల వయస్సు వచ్చేనాటికి- ఇంట్లో ఉన్నవారందరికీ నేను వండాల్సి వచ్చేది.

## అదంతా ఒక పీడకల...

ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా చెప్పాలి. మా ఇంటి పక్కనే ఇద్దరు అమ్మాయిలు ఉండేవారు. నేను వాళ్లింటికి ఆడుకోవటానికి వెళ్లేదాన్ని. నా స్నేహితురాళ్ల నాన్న నన్ను తాకరాని చోట్ల తాకుతూ ఉండేవాడు. అసభ్యకరమైన చేష్టలు చేస్తూ ఉండేవాడు. ఎవరితో చెప్పాలో కూడా తెలియని అమాయకత్వం నాది. ఈ లైంగిక వేధింపులు సుమారు ఏడేళ్ల పాటు సాగాయి. ఇప్పుడు ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే- అదంతా ఒక పీడకలలా అనిపిస్తుంది. బాల్యంలో జరిగిన అవాంఛనీయమైన సంఘటనలు మనస్సులో ముద్రపడిపోతాయి. అప్పుడే కాదు... ఇప్పుడు కూడా మన సమాజంలో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. అందుకే తల్లితండ్రులు... ముఖ్యంగా తల్లులు తమ అమ్మాయిల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వారికి 'గుడ్ టచ్...బ్యాడ్ టచ్'ల గురించి చెప్పాలి. అనుకోని సంఘటనలు ఎదురయితే- ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఇప్పించాలి. సాధారణంగా ఇలాంటి విషయాల గురించి ఎక్కువగా ఎవరు మాట్లాడరు. కానీ ఎవరో ఒకరు ముందుకు వచ్చి మాట్లాడితే తప్ప - ఈ తరహా సమస్యలకు పరిష్కారం గురించి సమాజం ఆలోచించదు. అందుకే ఆ అనుభవాలను నా ఆత్మకథలో రాశాను. కొన్ని పాడ్‌కాస్టలలో కూడా మాట్లాడాను.

## స్ఫూర్తి వీరే...

తమకు ఎదురయిన అవాంతరాలను ఎదుర్కొని నిలబడే మహిళలంటే నాకు చిన్నప్పటి నుంచి చాలా గౌరవం. వాళ్లనే స్ఫూర్తిగా భావించేదాన్ని. జైపూర్ రాణి సాహిబా గాయత్రీ దేవి నెలకొల్పిన మహిళా పాఠశాలలోనే నేను చదువుకొన్నా. మనకు స్వాతంత్ర్యం రాకముందే మహిళలకు సాధికారత అవసరమని భావించి నెలకొల్పిన పాఠశాల అది. ఆమె ఫోటో చూసినప్పుడల్లా నాలో కొత్త శక్తి వచ్చేది. అలాంటి మరో వ్యక్తి ఇందిరా గాంధీ. నాన్నకు ఇందిరాగాంధీ అంటే ఇష్టం. ప్రధానిగా ఆమె చేసిన పనులన్నీ కథలు కథలు చెబుతూ ఉండేవాడు. పురుషులతో నిండిపోయిన రాజకీయాల్లో ఆమె తనదైన ముద్ర వేయగలగటం చాలా ఆశ్చర్యంగా అనిపించేది. వీరిద్దరితో పాటుగా మా చుట్టూ పక్కలే నివసించే అనేకమంది మహిళలు చాలా గొప్పగా అనిపించేవారు. వీరు పెద్ద పెద్ద పనులు చేయకపోవచ్చు. కానీ తమకు ఎదురయిన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేవారు. నాకు కూడా వాళ్ల మాదిరిగానే జీవించాలని ఉండేది. కానీ కొన్ని పరిస్థితుల వల్ల 18 ఏళ్ల వయస్సులో ఇల్లు వదిలి బయటకు వచ్చేశాను. ఒక స్కూల్లో టీచర్‌గా చేరాను. ఆ రోజుల్లో ఇల్లు గడవాలంటే నెలకు రూ.4 వేలు ఖర్చు అయ్యేది. వేసవి సెలవుల్లో మాకు జీతాలు ఉండేవి కావు. ఏదో ఒక పని చేయకపోతే రోజు గడవదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక రోజు ఓ స్నేహితురాలు ఒబెరాయ్ హెూటల్‌లో రిసెప్షనిస్ట్ ఉద్యోగం ఉందని చెప్పింది. వాస్తవానికి నా చిన్నప్పటి నుంచి ఎప్పుడూ పెద్ద హెూటల్‌కు వెళ్లి ఎరగను. బయట తినటం అసలు ఉండేది కాదు. హెూటల్‌లో ఉద్యోగం అంటే మొదట్లో చాలా భయం వేసింది. ఇంటర్వ్యూకి వెళ్లకూడదనుకున్నా. కానీ జీతం రాకపోతే పస్తులు ఉండాల్సిన పరిస్థితి. పెద్ద హెూటల్‌లో ఉద్యోగం వస్తే జీతం క్రమం తప్పకుండా ఇస్తారనుకున్నా. ఇంటర్వ్యూకి వెళ్లా. ఇంగ్లీషు మాట్లాడగలను కాబట్టి నన్ను ఎంపిక చేసుకున్నారు. వాళ్ల స్పాలోని ఫ్రంట్ ఆఫీసలో ట్రైనీగా చేర్చుకున్నారు. నెలకు నాలుగు వేలు జీతం. ఆ ఉద్యోగమే నా జీవితాన్ని మలుపు తిప్పింది.

## అంచలంచెలుగా ఎదుగుతూ...

ఉద్యోగంలో చేరిన కొత్తల్లో నాకు కొన్ని లక్ష్యాలు ఉండేవి. సగంలో మానేసిన డిగ్రీ పూర్తి చేయటం మొదటిది. ఆ తర్వాత ఇంకో మంచి ఉద్యోగం చూసుకొని మారిపోవటం రెండోది. పెళ్లి చేసుకొని... భర్త, పిల్లలతో ఆనందంగా జీవించటం మూడోది. మొదటి మూడు నాలుగేళ్లు ఈ లక్ష్యాల కోసమే పనిచేశాను. ఆ తర్వాత నాకు ఆ ఉద్యోగం నచ్చటం మొదలయింది. ఒక స్పాను ఎలా నడపాలి, దానిలో ఎలాంటి వస్తువులు ఉండాలి, కస్టమర్లకు ఎలాంటి సేవలు అందించాలి? అనే విషయాలు నాకు తెలియకుండానే నేర్చేసుకున్నాను. కొత్త కొత్త ఆవిష్కరణలు చేసేదాన్ని. ఆ తరువాత ఒబెరాయ్ నుంచి మరొక హెూటల్‌కి మారా. ఇలా అతి తక్కువ కాలంలోనే ఒక పెద్ద గ్రూప్‌నకు డైరక్టర్ ఫర్ ఆపరేషన్స్‌గా ఎదిగా. ఆ స్థాయికి చేరుకున్న తర్వాత- హెూటల్ పరిశ్రమలో నేను చేయగలిగింది ఏమి లేదనిపించింది. కొత్త సవాళ్లు కావాలనిపించింది. అలా ప్రారంభమయిందే 'మేఘావి వెల్‌నెస్ సెంటర్'.

## ఆ అపోహ చాలామందిలో ఉంది...

ఒకే ఒక బ్రాంచ్‌తో ప్రారంభమయిన 'మేఘావి'కి ప్రస్తుతం 75 సెంటర్లు ఉన్నాయి. త్వరలోనే ముంబాయి ఎయిర్‌పోర్టులో మా బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్నాం. వీటిలో దేని నిర్వహణనూ ఇతరులకు ఇవ్వలేదు. అన్నింటినీ మేమే దగ్గరుండి చూసుకుంటాం. ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. వెల్‌నెస్ సెంటర్ అంటే కేవలం మసాజ్‌లు మాత్రమే చేస్తారనే అపోహ చాలామందిలో ఉంది. అలసిపోయిన దేహానికి, మనస్సుకు సాంత్వన చేకూర్చేదే వెల్‌నెస్ సెంటర్. అలా సాంత్వన చేకూర్చడానికి అంతర్జాతీయంగా అనేక రకాల అత్యాధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వాటి ద్వారా ఫలితాలు త్వరగా లభిస్తాయి. వీటిని మా సెంటర్ల ద్వారా మన దేశంలో కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నాం.. నా ఈ ప్రయాణంలో అనేకమంది సహకరించారు. వారి నుంచి అనేక కొత్త విషయాలు నేర్చుకున్నాను. నాకు ఎంతో అభిమానాన్ని పంచి ఇచ్చిన సమాజానికి తిరిగి ఇవ్వటానికి అనేక రకాలుగా నా వంతు కృషి చేస్తున్నా. ముఖ్యంగా చిన్నపిల్లలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిపి పనిచేస్తున్నా. అందరూ కలిసి

# జిలేబీ పేరులో ట్విస్ట్..

జలేబీలు - ఇమ్మర్తులు



కితాబ్ అల్ - తబిఖ్ (10వ శతాబ్ది), నియామత్ - నామా (13వ శతాబ్ది) వంటి గ్రంథాల్లో 'జలాబియా' అనే మిఠాయి ప్రస్తావన ఉంది. ఈ వంటకాన్ని గోధుమ పిండి, కోడిగుడ్లు, పాలు కలిపిన పిండితో పునుగులు వేగించి పంచదార పాకంలో ముంచి తయారు చేసేవారు. ఈ జలాబియా మనదేశానికి వచ్చేసరికే దక్షిణాదిలో ఇమ్మర్తి అనే వంటకం ఉంది! ఇమ్మర్తిని రెండు రకాలుగా చేసేవారు. దూదిలా రుబ్బిన మినప్పిండిని జంతికల మాదిరిగా వత్తి నూనెలో వేగించి, పాకంలో ముంచిన ఇమ్మర్తులు ఒకరకం కాగా, గోధుమపిండి, పెరుగు, నెయ్యి కలిపి జంతికలు వండి పాకంలో ముంచిన ఇమ్మర్తులు మరోరకం. ఆయుర్వేద గ్రంథాలు ఈ ఇమ్మర్తిని కుండలిని అని పేర్కొన్నాయి. జలాబియా ప్రాచుర్యంలోకి రావటంతో గోధుమపిండితో చేసిన ఇమ్మర్తిని 'జలేబీ' అని భారతీయులు పిల్చుకున్నారు. నిజానికి పర్షియన్ల జలాబియాకీ, భారతీయ జలేబీకీ తయారీలో గానీ, రంగు, రుచి, వాసన, ఆకారంలో గానీ అసలు పోలికే లేదు. అయినా, ఆహార చరిత్రకారులు జలేబీ పర్షియన్ల నుండే వచ్చిందని రాశారు. పేరు మాత్రమే స్వీకరించారు గానీ వంటకం మూలాలు పూర్తిగా భారతీయమైనవే! ఈ జలేబీ తెలుగువాళ్ల నోట జిలేబీగా మారింది. మహమ్మదీయుల పాలనలో మన భక్ష్యాలకు ప్రభువుల పేర్లు పెట్టడం పరిపాటిగా ఉండేది. మినప్పిండితో చేసిన ఇమ్మర్తిని తెలుగువాళ్లు జహంగీరు పేరుతో 'జాంగరీ' అన్నారు. ఉత్తరాదివాళ్లు జాంగరీని 'ఉరద్ కీ జలేబీ' అనే పిలుస్తారు నేటికీ! అక్బర్ పాదుషా పేరుతో ఏర్పడిన 'బాదుషా' కూడా అలాంటిదే! 1856 - 62లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ చార్లెస్ కానింగ్ భార్య పేరుతో బెంగాలీలు ఒక స్వీటుకి 'లేడీకెనీ' అనే పేరు పెట్టారు. అందువల్ల, ఇమ్మర్తి / కుండలిని వంటకాన్ని 'జలేబీ'గా పిలవడంలో ఆశ్చర్యం లేదు. జిలేబీ పిండిని తయారు చేసేటప్పుడు గోధుమపిండిలో సగం పుల్లపెరుగు, పెరుగులో సగం నెయ్యి కలిపి బాగా నానబెడతారు. పెరుగులోని మంచి బ్యాక్టీరియా వలన ఇది ప్రోబయాటిక్‌గా మారుతుంది. అయితే, వేడి నూనెలో వేయించేసరికి ఈ బ్యాక్టీరియా నశించినా, పెరుగువల్ల వచ్చే క్యాల్షియంలాంటి పోషకాలు మాత్రం జిలేబీలో మిగిలిపోతాయి. జిలేబీని పెరుగుతో తింటే కోల్పోయిన ప్రోబయాటిక్ గుణాలు సంపూర్ణంగా అందు తాయి. అమీబియాసిస్, అతిసారం, కలరా, అసిడిటీ వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. జిలేబీని ఉత్తరాది ప్రజలు ఉదయాన్నే పెరుగుతో తినడం శాస్త్రీయమే! జిలేబీని నూనెలో వేగించేటప్పుడు పెరుగులోని అమైనో యాసిడ్లు, గోధుమ పిండిలోని చక్కెర పదార్థాలు పరస్పరం రసాయన చర్య (మైలార్డ్ రియాక్షన్)కు లోనై జిలేబీ కాషాయ రంగులోకి మారుతుంది, కర కరగా అవుతాయి. వేడి పాకంలో ముంచిన తరువాత కూడా ఈ రియాక్షన్ కొనసాగుతుంది. అందుకే, జిలేబీని తగినంత రంగు రాగానే తీసేయాలి. మరీ నల్లగా మాడితే ఎక్రిలమైడ్ అనే హానికర రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఉత్తరాదిలో నల్లగా మాడిన జిలేబీని 'కాలా జిలేబీ' అంటారు. ఇది హానికరమైన వంటకమే! ఆయుర్వేద గ్రంథాల్లో జిలేబీ గురించి ఇలా ఉంది - “ఏషా కుండలినీ నామ్నా పుష్టికాంతి బలప్రదా ధాతువృద్ధి కరీ వృష్యా రుచ్యా చక్షి ప్రతర్పణి” అని. జిలేబీ శరీరానికి పుష్టినిస్తుంది, కాంతిమంతం చేస్తుంది. బలం ఇస్తుంది. ధాతువుల్ని (టిష్యూలను) పెంచుతుంది, రుచిని కలిగిస్తుంది. తర్పణి అంటే కొంచెం తింటే చాలు, సంతృప్తి కలుగుతుంది. సాధారణంగా చక్కెర లేదా బెల్లంతో తీగ పాకం తయారు చేస్తారు. బెల్లం పాకం కొంత మెరుగైనది. ఈ పాకంలో ఏలకుల పొడి, పచ్చకర్పూరం కలిపితే రుచికరంగా ఉంటుంది. రంగురసాయనాలు కలపొద్దు. మైదా కన్నా గోధుమపిండి, మొక్కజొన్న పిండి, రాగిపిండి, పండ్ల గుజ్జు కలిపి తయారు చేసిన జిలేబీలు ఆరోగ్యకరమైనవి! జిలేబీలు తిన్నాక వేడి నీళ్లు తాగితే తేలికగా అరుగుతుంది. ఇమ్మర్తి, జిలేబీగా పేరు, రూపం మారినా, రుచి మాత్రం మన వారసత్వ సంపదకు మధురమైన గుర్తుగా నిలిచిపోయింది. తీపి అనుభూతిని అందించడమే కాదు, శరీరానికి పుష్టిప్రదమైనవి ఈ జిలేబీలు!

**- డా. జి వి పూర్ణచందు, 94401 72642**

## పైనాపిల్ సల్సా...

కావలసిన పదార్థాలు: పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు: టమాటా ముక్కలు- అర కప్పు, కీరా, ఉల్లి, క్యాప్సికమ్ ముక్కలు - అర కప్పు, కొత్తిమీర - రెండు స్పూన్లు, పుదీనా - రెండు స్పూన్లు, మిరియాల పొడి - అర స్పూను, ఉప్పు - అర స్పూను, ఛాట్ మసాలా - అర స్పూను, నిమ్మరసం - రెండు స్పూన్లు.తయారుచేసే విధానం: ఓ వెడల్పాటి గిన్నెలో పైనాపిల్‌తో పాటు అన్ని కూరగాయల ముక్కలు, కొత్తిమీర, పుదీనా, మిరియాల పొడి, ఉప్పు, ఛాట్ మసాలా, నిమ్మ రసం వేసి అన్నీ బాగా కలిపితే పైనాపిల్ సల్సా రెడీ.

## జల్‌జీరాజి

కావలసిన పదార్థాలు: నీళ్లు - ఒకటిన్నర కప్పు, చింతపండు(వేడి నీళ్లలో నానబెట్టిన) - స్పూను, పుదీనా - అర కప్పు, జీలకర్ర - ఒకటిన్నర స్పూను, సోంపు - స్పూను, మిరియాలు - అర స్పూను, ఇంగువ - చిటికెడు, ఆమ్‌చూర్ - స్పూను, ఛాట్ మసాలా - స్పూను, యాలకులు - ఒకటి, బూందీ - రెండు స్పూన్లు, ఉప్పు - తగినంత. తయారుచేసే విధానం: పుదీనా ఆకుల్ని బాగా కడిగి, నానబెట్టిన చింతపండు నీళ్లతో పాటు గ్రైండర్‌లో వేయాలి. సోంపు గింజలు, మిరియాలు, జీలకర్ర, యాలకులు జతచేయాలి. ఇంకా ఆమ్‌చూర్, ఛాట్ మసాలా, ఇంగువ, ఉప్పు కూడా వేసి గ్రైండర్‌లో చట్నీలా చేసుకోవాలి. ఈ జల్‌జీరా చట్నీని ఓ గిన్నెలోకి తీసుకుని ఇందులో 1.5 కప్పుల నీళ్లని కలపాలి. ఓసారి రుచి చూసి ఉప్పు తక్కువగా ఉంటే కలుపుకోవాలి. చిక్కగా అనిపిస్తే మరికొన్ని నీళ్లని కలపొచ్చు. ఈ జల్‌జీరాను గాజు గ్లాసుల్లో పోసుకుని పైన కాస్త బూందీ, పుదీనా ఆకులు అలంకరిస్తే సరి. బూందీని ముందుగా నీళ్లలో నానబెట్టి నీటిని పిండేసి కూడా జల్‌జీరాలో కలుపుకోవచ్చు.వెయ్యేళ్లనాటి ఖండ లడ్డూ..

# వెయ్యేళ్లనాటి ఖండ లడ్డూ..

క్రీ.శ. 1025లో, పశ్చిమ చాళుక్య ప్రభువు రెండవ జయసింహ కోరికపై 'లోకోపకార' అనే తొలి విశ్వవిజ్ఞానకోశాన్ని చావుండరాయ అనే కవి కన్నడంలో రచించాడు. ఇదే సమయంలో తూర్పు చాళుక్య ప్రభువు రాజరాజనరేంద్రుడి కోరిక మీద పావులూరి మల్లన గణితశాస్త్ర గ్రంథం సారగణిత సంగ్రహం వెలువరించాడు. సరిగ్గా వెయ్యేళ్లక్రితం దక్షిణాదిలో ప్రాంతీయ భాషల్లో వెలువడిన తొలి వైజ్ఞానిక గ్రంథాలివి. లోకోపకారం కోసం పోటీపడ్డ ఇద్దరు ప్రభువుల విజ్ఞానోపాసనకు ఇదే నిదర్శనం! సంస్కృతంలో అప్పటివరకు నలుడి 'పాక దర్పణం' మాత్రమే ప్రామాణిక గ్రంథంగా ఉండగా, లోకోపకారంలోని సూపశాస్త్ర అధ్యాయం అనేక విస్తృతమైన వివరాలను అందించింది. 1950లో హెచ్. శేషయ్య కన్నడ టీకతో లోకోపకారాన్ని ప్రచురించగా, 2006లో ఏషియన్ అగ్రి ఫౌండేషన్ తరపున వాల్మీకి శ్రీనివాస అయ్యంగార్ దీని ఆంగ్ల అనువాదాన్ని తెచ్చారు. లోకోపకార గ్రంథంలో రోజువారీ ఆహార ధాన్యంగా బార్లీని వాడుకునే కొన్ని ఉపాయా లను వివరించాడు. బార్లీ ఇంగ్లీషు పదం. మన వాళ్లు యవధాన్యం అనేవారు. బార్లీ, ఓట్స్ ఒకే కుటుంబానికి చెందినవి. సమాన గుణధర్మాలు కలిగినా మనవి కాబట్టి, బార్లీ మనకి ఎక్కువ హితవుగా ఉంటుంది. బార్లీతో వివిధ వంటకాల గురించి చావుండరాయ వివరించాడు: బార్లీ పిండి: పాలను చిక్కగా మరిగించి, కడిగి శుభ్రపరచిన బార్లీని అందులో ఒక రాత్రంతా నాననివ్వాలి. మర్నాడు ఆ బార్లీని ఎండబెట్టి మెత్తగా పిండి పట్టుకుంటే బియ్యప్పిండి గోధుమపిండికి బదులుగా కూర, పులుసుల్లో చిక్కదనం కోసం వాడుకోవచ్చు. బార్లీ లడ్డూ: ఇలా తయారు చేసిన బార్లీ పిండిలో కుంకుమపువ్వు, ఏలకుల పొడి, చక్కెర కలిపి, నెయ్యి వేసి తయారుచేసిన లడ్డూలు అమితంగా చలవనిస్తాయి. తక్షణ శక్తి దాయకాలు. లివర్ని, మూత్రపిండాల్ని శక్తిమంతం చేస్తాయి. బార్లీ పాయసం: ఈ బార్లీ పిండిని పాలలో ఉడికించి కుంకుమపువ్వు, ఏలకులపొడి, పచ్చకర్పూరం, వగైరా కలిపి కాచిన పాయసం అమిత బలకరం. చలవచేస్తుంది. వేసవిలో వడదెబ్బ కొట్టకుండా ఉంటుంది. బార్లీ హల్వా: పాలలో తగినంత చక్కెర పానకం కలిపి సగం మిగిలేంతదాకా మరిగించి పైన చెప్పిన బార్లీ పిండిని కలిపి ఉడికించాలి. నెయ్యి కొద్దికొద్దిగా పోస్తూ ఈ మొత్తం ముద్దగా గట్టిపడేవరకూ కలుపుతూ ఉడికిస్తే బార్లీ హల్వా సిద్ధం. కుంకుమపువ్వు, ఏలకులపొడి, డ్రై నట్స్, డ్రై ఫ్రూట్స్ వగైరా కలుపుకోవచ్చు. మైదాతో వండిన హల్వాకన్నా ఎన్నో రెట్లు పోషకవిలువలు కలిగినది. ఆరోగ్యకరమైంది కూడా! ఖండ లడ్డూ: పైన చెప్పిన బార్లీ హల్వాలో ఖర్జూరం, తియ్యరేగుపండు లేదా ద్రాక్ష లాంటి పండ్ల గుజ్జు కలిపి, కుంకుమ పువ్వు, దాల్చినచెక్క, బిరియానీ ఆకు, పచ్చకర్పూరం లాంటివి రుచికొద్దీ కలుపుకుని ఉండలు కట్టుకొని పంచదార పొడిలో పొర్లిస్తే దాన్ని ఖండలడ్డూ అంటారని లోకోపకార పేర్కొంది. బార్లీ అప్పాలు: పైన చెప్పిన బార్లీ హల్వాని ఉండలు కట్టి వేళ్లతో గుండ్రంగా, మందంగా వత్తి నేతిలో వేగించినవి బార్లీ అప్పాలు. ఇంకా... పైన చెప్పిన బార్లీ పిండిని ఉడికిం చిన జావలో ఉప్పు నిమ్మరసం కలిపి తాగితే వడదెబ్బ నుండి బైటపడతారు. గోరువెచ్చని పాలలో ఈ పిండిని తగినంత కలిపి తోడు పెట్టి చిలికిన మజ్జిగ మంచి ప్రోబయాటిక్, ప్రీబయాటిక్ ఆహారం. ఉదయాన్నే చిలికి తాగితే మంచిది. విరేచనకారి కూడా! బార్లీలో ప్రొటీన్లు, క్యాల్షియం, ఐరన్,ఫాస్ఫరస్, జింక్ ఉన్నాయి. అధిక ఆహారపీచు (డయటరీ ఫైబర్) ఉంది. షుగర్, స్థూలకాయం సమస్యలకు బార్లీయే ప్రత్యామ్నాయం. కడుపులో మంట, విరేచనబద్ధత, వడదెబ్బ నివారించడంలో సహాయపడుతుంది. చావుండరాయ సూచించిన విధంగా, పాలలో నానబెట్టి ఎండబెట్టి పొడి చేసే బియ్యం, గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. కావలసిన పదార్థాలు: గడ్డ కట్టిన చల్లని పాలు - రెండు కప్పులు, జీడిపప్పు ముక్కలు - రెండు స్పూన్లు, అరటిపండు ముక్కలు - రెండు కప్పులు, చక్కెర - రెండు స్పూన్లు, మాల్ట్ పొడరు - రెండు స్పూన్లు. తయారుచేసే విధానం: అరటిపండు ముక్కలు, కాస్త జీడిపప్పు పలుకులు, మాల్ట్ పౌడర్ వేసి మిక్సీలో తిప్పాలి. ఆ తరవాత గడ్డకట్టిన పాలనూ చేర్చి మూడు నిమిషాలు మిక్సీ తిప్పి గ్లాసుల్లో పోసుకుని పైన మిగిలిన మాల్ట్ పౌడర్, జీడిపప్పు పలుకులతో అలంకరిస్తే షార్జా షేక్ రెడీ.

## మ్యాంగో మస్తానీ

కావలసిన పదార్థాలు: పెద్ద మామిడిపళ్లు - 3, చల్లని పాలు - ఒకటిన్నర కప్పు, చక్కెర - మూడు స్పూన్లు, పిస్తా పలుకులు - ఆరు, జీడిపప్పు పలుకలు - ఆరు, బాదం పలుకులు - ఆరు, వెనీలా ఐస్‌క్రీమ్ - ఏడు స్కూప్‌లు. తయారుచేసే విధానం: మామిడిపండు ముక్కలు, చక్కెర, పాలను బ్లెండర్ జార్‌లో తిప్పుకోవాలి. పొడవాటి గాజు గ్లాసుల్లో ఈ జ్యూస్‌ని వేసి పైన ఒక్కో ఐస్‌క్రీమ్ స్కూప్, డ్రైఫ్రూట్స్, మిగిలిన మామిడి పండు ముక్కలూ వేస్తే మ్యాంగో మస్తానీ తయారు.

# తాలింపు నుంచి తండూరి దాకా...



“తాలితం భృష్టకం స్విన్నం శుష్కం
బహురసం సృతమ్
తాందూరం వంటితం చైవం శూల్యం చ పుటపాకస్య ..”

పాకశాస్త్ర గ్రంథాల్లో వంటకాలకు తాలితం, భృష్టకం, స్విన్నం, శుష్కం, బహురసం, తందూరు, వంటితం, శూల్యం, పుటపాకం ఇలా అనేక పద్ధతులున్నాయి. ఇప్పుడు వాటి పేర్లను ఒకసారి గుర్తుచేసుకుందాం. తాలితం (ఫ్రైయింగ్): ఇది మూడు రకాలుగా ఉంటుంది: షాలో ఫ్రై: కొద్దిగా నూనె వేసి తాలింపు గింజలు వేగించటం. ఆరోగ్యానికి మేలు చేస్తుంది. డీప్ ఫ్రై: సమోసాలు, వడలు, పూరీల్లాంటివి ఎక్కువ నూనెలో వేగించటం. దీనివలన ఫ్రీరాడికల్స్, ఫ్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఆ వంటకంలో చేరతాయి. ఆరోగ్యానికి హాని. పాన్ ఫ్రై: అట్లు, దోసెలు వంటివి పెనం మీద కొద్దిగా నూనె వేసి కాల్చడం. నూనె పరిమితంగా వాడితే ఆరోగ్యకరం. భృష్టకం (డ్రై రోస్టింగ్): నెయ్యి/నూనె లేకుండా భాండీలో వేగించటం భృష్టకం.

## ఇది రెండు రకాలు:

డ్రై రోస్టింగ్: నూనె లేకుండా వేరుశనగలు, జీలకర్ర లాంటి గింజల్ని లేదా అధాన్యాన్ని భాండీలో వేగించటం. టోస్టింగ్: బ్రెడ్, ఉల్లిపాయ ముక్కల్లాంటివి కొద్దిగా కాల్చడం. ఇది తేలికగా అరిగేలా చేస్తుంది. స్విన్నం (బాయిలింగ్/స్టీమింగ్): తగినన్ని నీళ్లు పోసి తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండటం స్విన్నం. ఉదా: గంజివార్చిన అన్నం. ఇది ఆహారాన్ని అరిగేలా చేస్తుంది. స్టీమింగ్: ఇడ్లీ, కుడుముల వంటివి నీటి ఆవిరితో వండటం. పోషకాలు పదిలంగా ఉంటాయి శుష్కం (స్టిర్ ఫ్రైయింగ్): చాలా కొద్దిగా నూనె వేసి, తరిగిన కూరగాయలు వేసి మూతపెట్టి సన్నమంట మీద ఉమ్మగిలపెట్టడం. ఆరోగ్యకరమైన విధానం ఇది. బహురసం (సిమ్మరింగ్): ఎక్కువ నీళ్లలో ఎక్కువ కూరగాయముక్కలు లేదా మాంసం వేసి ఉడికించిన పులుసు లాంటివి! ఇది ఆరోగ్యకర విధానం. పాలలో బియ్యం వేసి పరమాన్నం కాయటాన్ని 'పోచింగ్' అంటారు. కూరగాయల ముక్కల్లో చింతపండు రసం పోసి పులుసుకూర ఉడికించటాన్ని 'స్ట్యూయింగ్' అంటారు. తందూరం: ఈ పేరు పర్షియన్ మూలాల్లోంచి వచ్చిందని చెప్తారు. కానీ, సంస్కృతంలో తండకః అంటే, తులసి కోటలాంటి చిన్న స్తంభాకృతి అని! ఈ ఆకారంలోని పొయ్యిలో మంట మీద నాన్, రోటీలను కాల్చే విధానాన్ని తండూరం అని పిలిచి ఉండవచ్చు. ఈ పద్ధతిలో వండినవి తేలికగా అరుగుతాయి. వంటితం (బ్రైజింగ్): కొద్దిగా నూనె వేసి సన్నసెగన బెండకాయ వేపుడు, చేమదుంపల వేపుడు లాంటివి వేగించే ప్రక్రియ. శూల్యం (బార్బెక్యూ): శూలానికి లేదా కడ్డీకి మాంసం ముక్కల్ని గుచ్చి మంట మీద కాల్చటం. ఇది బార్బెక్యూ వంట



పద్ధతి. ఆదిమానవుడు అనుసరించిన విధానం ఇది! మాంసం తేలికగా అరుగుతుంది. దీన్ని బిబిక్యూ అని, బాబీ అని ముద్దుగా పిలుస్తున్నారిప్పుడు. పుటపాకం (పిట్ బార్బెక్యూ): భూమిలో గుంట తీసి వంటపదార్థాలను కాల్చే విధానం పిత్తలకుండు పద్ధతి. ఇన్ని పద్ధతులున్న సంస్కృతిలో ఈ వంటకాలన్నింటికీ తగిన పేర్లు ఉన్నాయి. ఈ పదాలు తిరిగి మన వంటింట్లోకి రావాలంటే వాటి గురించిన అవగాహన అవసరం. డీప్ ఫ్రై, గ్రిల్లింగ్, బేకింగ్ అన్నవే కాదు, తాలితం, స్విన్నం, భృష్టకం కూడా మన ఆహార కథను చెబుతున్నాయి!

**- డా. జి వి పూర్ణచందు, 94401 72642**

## ఆలూ టిక్కా పిజ్జా

కావలసిన పదార్థాలు: ఆలూ (ఉడికించి, మెత్తగా చేసింది)- రెండు, మొక్కజొన్న పిండి -పావు స్పూను, మిరియాల పొడి - పావు స్పూను, చిల్లీ ఫ్లేక్స్ - స్పూను, పిజ్జా సాస్- రెండు స్పూన్లు, ఉల్లి, టమాటా - అర కప్పు, క్యాప్సికమ్ - అర కప్పు, స్వీట్ కార్న్ - పావు కప్పు, ఛీజ్ - స్పూను, ఉప్పు, నూనె - తగినంత. తయారుచేసే విధానం: ఓ పెద్ద గిన్నెలో ఆలూ, మొక్కజొన్న పిండి, అర స్పూను చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి వేసి అన్నీ బాగా కలపాలి. చేతులకి కాస్త నూనె పూసుకుని మెత్తగా చేసిన ఆలూను ముద్దలుగా చేసుకుని అరచేయి అంత సైజ్‌లో చిన్న రొట్టెలా వత్తుకోవాలి. ఈ రొట్టెలన్నింటినీ నూనెలో అటూఇటూ దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక్కోదాని మీద పిజ్జా సాస్‌ను పూసి, ఉల్లి, క్యాప్సికమ్, టమాటా, స్వీట్‌కార్న్, చిల్లీ ఫ్లేక్స్ వేసి పెనం మీద రెండు నిమిషాలపాటు వేడిచేస్తే ఆలూ టిక్కా పిజ్జా రెడీ. కావలసిన పదార్థాలు: కీరా - ఒకటి, కరివేపాకు - ఎనిమిది ఆకులు, పుదీనా - ఎనిమిది ఆకులు, పచ్చి లేదా ఎండు ఉసిరి- ఒకటి, రాతి ఉప్పు- కొంచెం, నీళ్లు - గ్లాసు, జీలకర్ర - పావు స్పూను. తయారుచేసే విధానం: కీరాను ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఈ ముక్కలతో పాటు అన్ని పదార్థాలను కలిపి స్మూతీ చేసుకోవాలి. గ్లాసు నీళ్లను జతచేసి మిక్సీలో వేసి, వడగడితే కీరా- కరివేపాకు జ్యూస్ సిద్ధం. మండే ఎండలలో చక్కని ఉపశమనం ఇది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com